

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 340 | ఎడిటర్ : బరిగెల శివ | గురువారం 06, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


ప్రైవేట్ వ్యాపారాలకు రెక్కలు వచ్చాయి

మనుషులను బట్టి వ్యాపారాలు ఉంటున్నాయి

ఓరుగల్లు చరిత్ర గొప్పతనాన్ని అవమాన పరుస్తున్నారు

ఓరుగల్లును రక్షించాల్సిన బాధ్యత నాయకులదే

యువత పూర్తిగా నాశనం అవ్వడానికి ప్రధాన కారణం ఓయోలే

ఉద్యోగాల వేటలో పాటుపడాల్సిన యువత ఓయోల చుట్టూ చెక్కర్లు కొడుతున్నారు

కంబైన్డ్ రూమ్స్ కళాచారణం ఎక్కువైంది

డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాంలు ఎక్కువగా జరగాలి

ప్రైవేట్ వ్యాపారాలన్నీ ప్రజల్ని మోసం చేస్తున్నాయి : డాక్టర్ బరిగెల శివ

# ఓరుగల్లులో.. ఓయోల దందా !




డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్



హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

ఓరుగల్లు ప్రాంతానికి చెక్కుచెదరని చరిత్ర ఉందని డాక్టర్ బరిగెల శివ అభివర్ణించారు.రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించబడిన తెలంగాణ రాష్ట్ర రెండవ రాజధాని ఓరుగల్లు పట్టణం ఓయో రూముల దందాలో చిక్కుకొని విలవిలలాడుతుందని తెలిపారు.వరంగల్ పోలీసు ఉన్నత అధికారులు యువత రక్షణ మార్గదర్శకాలను ఎప్పటికప్పుడు కాపాడుతూ డ్రగ్స్ అవగాహన సదస్సులను,ర్యాగింగ్ గంజాయి నిర్మూలనకు సంబంధించిన నియంత్రణ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు చేపడుతున్నప్పటికీ యువత మాత్రం వాటిని పెడచెవిన పెడుతూ విచ్చలవిడి దుబారా తిరుగుడుకు అలవాటు పడుతున్నారని అన్నారు.ముఖ్యంగా కాలేజీలలో చదువుతున్న యువత చెడు మార్గాలకు అత్యంత సన్నిహితంగా ఆకర్షితులవుతూ రాజకీయంపై మక్కువ పెంచుకుంటూ జీవితాలను వ్యసనాలకు దగ్గరగా చేర్చుకొని బంగారం లాంటి భవిష్యత్తులను బజారుపాలు చేసుకుంటున్నారని పేర్కొన్నారు.ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 13 జిల్లాలకు ప్రాతినిధ్యాలు వహిస్తున్న పేరుమోసిన విద్యాసంస్థలు ఎన్ఐటి కేఎంసి కాకతీయ విశ్వవిద్యాలయాల లాంటి పేరు మోసిన విద్యాసంస్థలతో పాటు కాలోజీ నారాయణ హెల్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రైవేటు యూనివర్సిటీల విద్యార్థిని విద్యార్థులు ప్రైవేట్ హాస్టల్లో ఉండుకుంటూ విద్యను కొనసాగిస్తున్నామనే నమ్మకాన్ని కుటుంబాలకు కనపరుస్తూ రాత్రి వేళల్లో పూర్తిగా రోడ్లపై తిరుగుతూ చెక్కర్లు కొడుతున్నారని తీవ్రంగా మందలించారు.తల్లిదండ్రుల ఆశయాలను యువత ఉజ్వల భవిష్యత్తును స్థాపించుకోవాల్సిన విద్య సంవత్సరపు కాల పరిమితులలో ఎక్కువ శాతం యువత ఓయోల చుట్టూ ఆకర్షితులవుతూ సన్మార్గంలో సాగుతున్న జీవితాలను దుర్మార్గాల వైపు అలవాటు పడుతున్నారని గుర్తు చేశారు.పల్లె ప్రాంతాలలో పట్టణాలలో చాలాచోట్ల డ్రగ్స్ గంజాయి స్థావరాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయని వాటన్నింటిని నియంత్రించాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులతో పాటు పోలీసు ఉన్నతాధికారులదేనని గుర్తు చేశారు.పోలీస్ పెట్రోలింగ్ జీబులు రాత్రి సమయాలలో యువతను బయట తిరగకుండా పూర్తిగా కట్టడి చేస్తున్నప్పటికిని దారి తప్పిన యువత మేజర్ల మంటూ అధికారులు చెబుతున్న మాటలను కూడా వినకుండా కంబైన్డ్ స్టడీతో విద్యార్థినీ విద్యార్థులు ఒకే రూములలో చదువుకుంటున్నామంటూ కొత్త ఉరవడికి చెందిన సంస్కృతిని స్థాపిస్తున్నారని

- మిగతా 2లో..

## కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి

కాంగ్రెస్ అంటే ముస్లింలు.. ముస్లింలు అంటే కాంగ్రెస్

మైఆనర్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా

జూబ్లీహిల్స్‌లో మరోమారు సిఎం రేవంత్ ప్రచారం



2

## మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

2

వారిని మనసారా అభినందించిన ప్రధాని



## బీహార్‌లో.. నేడు తొలిదశ పోలింగ్

3

భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం

18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్

ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్



## బిల్డింగ్ అనుమతుల్లో.. అక్రమాలు

కోర్టు కేసులు నడుస్తున్న భూములకు బిల్డింగ్ అనుమతులు ఇస్తున్నారు

భూ వివాదాలు జరగడానికి ప్రధాన కారణం అక్రమ బిల్డింగ్ అనుమతులే

టైటిల్ లేని భూములకు బిల్డింగ్ అనుమతులను మంజూరు చేస్తున్నారు

పట్టాదారుల ప్రమేయం లేదు భూమి విచారణ లేదు అనుమతులు ఎలా ఇస్తారు

బత్తిని శ్రీనివాసరావు భూకబ్జాలకు మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారు

అక్రమంగా మంజూరు చేసిన అనుమతులను తక్షణమే రద్దు పరచాలి

ముస్లిం పట్టదారులు పెట్టుకున్న ఆర్జికి నేటికీ విచారణ లేదు




2

# కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే మరింతగా అభివృద్ధి

**అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు నొప్పి**
**కాంగ్రెస్ అంటే ముస్లింలు..ముస్లింలు అంటే కాంగ్రెస్**
**మైఆనర్టీల మద్దతుతోనే తాను కొడంగల్‌లో గెలిచా**
**జూబ్లీహిల్స్‌లో మరోమారు సిఎం రేవంత్ ప్రచారం**



**హైదరాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్) :**

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తాం అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రజలకు హామీ ఇచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో రూ.400 కోట్లతో అభివృద్ధి పనులు చేస్తున్నాం. నాలుగు వేల ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం అన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా షేక్‌పేట్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. భారత రాష్ట్ర సమితి పేరుతో భాజపా ఓట్లు అడుగుతోందని ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లో మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమాధానం చెప్పాలన్నారు. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే ఎందుకు బాధో చెప్పాలన్నారు. కిషన్‌రెడ్డికి సవాల్ విసిరితే ఎందుకు స్పందించడం లేదు. నిన్న నేను మాట్లాడిన మాటలను వక్రీకరించారు. మొదటి నుంచి నేను సెక్యులర్ భావాలు ఉన్న వ్యక్తిని. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు మైనార్టీలకు అనేక అవకాశాలు కల్పించింది. కొడంగల్‌లో నేను 3 సార్లు గెలవడానికి మైనార్టీల సహకారం ఉంది. 20 నెలల కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఇబ్బందులు లేకుండా చూశాం. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఎలా ఇచ్చారని కిషన్‌రెడ్డి అడుగుతున్నారు. ఎందుకు ఇవ్వొద్దో.. కిషన్‌రెడ్డి చెప్పాలన్నారు.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి ఇస్తే కిషన్‌రెడ్డికి ఏం ఇబ్బంది. ప్రధాని మోదీ, మాజీ సీఎం కేసీఆర్ ఒక్కటేనన్నారు. ముస్లింలను భారత రాష్ట్ర సమితి మోసం చేస్తోంది. సవాల్ విసిరి పారిపోవడం కేటీఆర్‌కు అలవాటుగా ఉంది. కేసీఆర్ పదేళ్లలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించారా అని సీఎం ప్రశ్నించారు. కాళేశ్వరం కేసులో సీబీఐ విచారణ ఎందుకు జరిపించడం లేదని రేవంత్‌రెడ్డి ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ మంత్రి కేటీఆర్ హైదరాబాద్ అభివృద్ధిపై చర్చలకు రావాలని సవాల్ విసిరారని.. ఆయనకు సవాల్ విసరడం పారిపోవడం అలవాటేనని సెటైర్లు గుప్పించారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి తాను సవాల్ విసిరితే ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎందుకు అరెస్ట్ చేయడం లేదో ఢిల్లీలో తేల్చుకోవాలని ఛాలెంజ్ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ ఎందుకు కట్టకూడదో కిషన్‌రెడ్డి చెప్పాలని నిలదీశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక బరిలో అసలు బీజేపీనే లేదని దెప్పిపొడిచారు. ఇక్కడ బీఆర్‌ఎస్ పేరుతో బీజేపీ ఓట్లు అడుగుతోందని పేర్కొన్నారు. ముస్లింలను బీఆర్‌ఎస్ మోసం చేస్తోందని ఆరోపించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో సెంటిమెంట్ పనికి రాదని విమర్శించారు. ఒకవేళ సెంటిమెంట్ అయితే పీజేఆర్‌పై పోటీ పెట్టింది బీఆర్‌ఎస్ కాదా..? అని అన్నారు. పదేళ్లుగా బీఆర్‌ఎస్ జూబ్లీహిల్స్‌కి ఏం ఇచ్చిందని నిలదీశారు. కాంగ్రెస్ అంటే ముస్లిం.. ముస్లిం అంటే కాంగ్రెస్ అని అభివర్ణించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్‌ను గెలిపిస్తే మరిన్ని అభివృద్ధి పనులు చేస్తామని ఉద్ఘాటించారు.

# మహిళా క్రికెట్ జట్టుకు మోడీ ఆతిథ్యం

**వారిని మనసారా అభినందించిన ప్రధాని**



**న్యూఢిల్లీ,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

మహిళల వన్డే ప్రపంచ కప్ విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టును ప్రధాని మోడీ అభినందించారు. మీరు భారత పతాకను ఎగరేసారని ప్రశంసలు కురిపించారు. అసమాన ప్రతిభను పరదర్శించారని ప్రశంసించారు. బుధవారం ప్రధాని నరేంద్ర మోదీని మహిళా క్రికెట్ జట్టు కలిసింది. దిల్లీలోని ప్రధాని నివాసంలో టీమ్‌ఇండియాకు మోదీ ఆతిథ్యం ఇచ్చారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్‌తో జట్టు సభ్యులు సాయంత్రం ప్రధాని నివాసానికి చేరుకున్నారు. వరల్డ్ కప్ విశేషాలను టీమ్ ఇండియా క్రీడాకారిణులు మోదీతో పంచుకున్నారు. ఈ సందర్భంగా వరల్డ్ కప్ ఛాంపియన్లకు ప్రధాని అభినందనలు తెలిపారు. వరుసగా మూడు ఓటములు, సోషల్ మీడియాలో ఎదురైన ట్రోలింగ్‌ను సైతం ఎదుర్కొని గొప్ప విజేతగా నిలిచారంటూ ప్రశంసించారు. 2017 వరల్డ్ కప్ ÷నైల్‌లో భారత్ చివరి వరకు పోరాడినా విజయం సాధించకలేక రన్నరప్‌తో సరిపెట్టుకుంది. అప్పుడు మిథాలీ రాజ్ నేతృత్వంలోని జట్టు నరేంద్ర మోదీని కలిసింది. తాజాగా ఆ విషయాన్ని ప్రధాని గుర్తు చేసుకున్నారు. అనంతరం భారత ప్లేయర్లు ప్రధానికి వరల్డ్ కప్ ట్రోఫీతోపాటు 'నమో 1' జెర్సీని అందజేశారు. ఈ సందర్భంగా వారితో ప్రధాని గ్రూప్ ఫోటో దిగారు. మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



# ఓరుగల్లులో ఓయోల దందా !

మొదటి పేజీ తరువాయి

మండిపడ్డారు.పట్టణ ప్రాంతంలోని అన్ని ప్రధాన నగరాలలో ఉన్నటువంటి ఓయో రుములను ప్రైవేట్ లాడ్జిలను నియంత్రించాలని ప్రజల జీవన విధానానికి యువత జీవన విధానానికి పూర్తి ఆటంకాలు కల్పిస్తున్న ఇలాంటి వ్యాపారాలకు చెందిన పద్ధతులను సంపూర్తిగా అరికట్టాలని ఓరుగల్లు నాయకులకు సూచించారు.ప్రజల బాగోగులను పట్టించుకుంటున్న ఉన్నతాధికారులు ప్రైవేట్ వ్యాపారాల సంస్థలపై ఉక్కుపాదం మోపక తప్పదన్నారు.ఓరుగల్లు చరిత్రను దిగదినానికి దిగజారుస్తున్న స్వార్థపూరిత వ్యాపారాలు స్వార్థపూరిత రాజకీయాలు స్వార్థపూరిత అవకాశాలను పూర్తిగా అరికట్టాల్సిందేనన్నారు.గుడుంబా స్థావరాలు ఎక్కడికక్కడ పెరిగిపోతున్నాయని గత కొంతకాలంగా వాటిని అరికట్టడంలో ప్రభుత్వ యంత్రాంగాలకు చెందిన వ్యవస్థలు వెనుకబడిపోయాయని విమర్శించారు.గంజాయి పెంపకం గాఢంగా పెరిగిపోతుండగా అన్ని విద్యాసంస్థల చుట్టూ డ్రగ్స్ వ్యాపకం చూడముచ్చటగా సాగుతుందని తీవ్రంగా మందలించారు.ప్రైవేట్ హాస్టల్స్ ప్రభుత్వ హాస్టల్స్ చట్టబద్ధతను దాటుతున్నాయని వాటి వల్ల యువత మధ్య రాత్రి వేళ విచ్చలవిడిగా తిరుగుతూ పద్దులు దాటుతున్నారని గుర్తు చేశారు.మధ్యరాత్రి రోడ్లపై సంచరిస్తున్న యువతను తుక్కు తుక్కు చితక బాదైనా యువత తిరుగుల్లో మార్పులు సంభవించ బడేవిధంగా కఠినంగా వ్యవహరిస్తూ తీవ్రంగా కృషి చేయాల్సిన అవసరం చాలా ఉందన్నారు.సిటీ సెంటర్లలోని ఓయో రూములను ప్రైవేటు కన్సల్టెన్సీ వ్యాపారాలను అరికట్టాలని అలాగే లాడ్జిల గోలలు ఎక్కువవుతున్న ప్రాంతాలలో పోలీసు భద్రత సంపూర్తిగా కొనసాగించాలని సూచించారు.ప్రయాణికులకు సౌకర్యాలు అంటూ ఓయో రూములను పెంచి పోషిస్తున్న యజమాన్యాలను కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ముఖ్యంగా ఓయో రూములు నడుపుకొనుటకు పొందుకుంటున్న అనుమతులు ఏమిటి నడిపిస్తున్న వ్యాపారాలు ఏమిటో అధికార యంత్రాంగాలు తీవ్రంగా పరిగణించాలన్నారు.మొన్నటికి మొన్న మొంథా తుఫాను ఉమ్మడి వరంగల్ జిల్లాను ఊచకోత కోసినంత పని చేయగా తుఫాను వేధింపులు తట్టుకోలేక కొన్ని ప్రాంతాలు, ప్రాంతాలలోని ప్రజలు ఇంకా తేలుకోలేదని ఆస్తి నష్టం ఆరోగ్య నష్టం తీవ్రంగా కొనసాగుతుందన్నారు.ప్రజలకు విపరీతమైన ఆస్తి నష్టం జరిగిన అధికారులు పట్టించుకోవడంలేదని నష్టపోయిన కుటుంబాల జాబితాకు ప్రజా ప్రతినిధులు ఇప్పటికీ నిధులు మంజూరు చేయడం లేదని తీవ్రంగా విమర్శించారు.ప్రజలకు మేలు జరిగేది ఎన్నడు అంటూ గుర్తుకు చేస్తూ జిల్లా రాజకీయాల్లో గల్లీ గల్లీల రాజకీయ నాయకుల వర్గ పోరు పెరిగిపోతుందని దానితోపాటు ఉమ్మడి జిల్లాలకు కేంద్ర బిందువుగా నిలిచిన హన్మకొండ వరంగల్ కాజీపేట్ లాంటి ప్రాంతాలను మెరుగైన అభివృద్ధితో ముందుకు నడిపించాలని సూచించారు.ఉమ్మడి వరంగల్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చేయూతనివ్వాలని తెలుపుతూ తక్షణమే కావాల్సిన నిధులను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.అసాంఘిక శక్తుల భరతం పడుతూ ఉమ్మడి వరంగల్ ప్రాంతాన్ని మెరుగైన స్థాయిలో కాపాడుకోవాలని యువతను ప్రజలను రక్షించుకునే ప్రయత్నంలో భాగంగా ప్రైవేట్ వ్యాపారాలను చీకటి వ్యాపారాలను డ్రగ్స్ వ్యాపారాలను గంజాయి వ్యాపారాలను అరికడుతూ నిర్మూలిస్తూ యువతను రక్షించుకోవాలని తెలిపారు.మధ్యరాత్రి వరకు అక్రమంగా సాగుతున్న మద్యం షాపుల వ్యాపారాలను,ఓయో రూంలో వ్యాపారాలను తీక్షనంగా పసిగడుతూ అలాంటి వాళ్లపై చర్యలు తీసుకుంటూ ప్రధాన ప్రాంతాల్లోని ప్రైవేట్ హాస్టల్ల చుట్టూ రక్షణను కల్పిస్తుండడంతోపాటు సదుద్దేశాలకు,సహృదయ మార్గాలకు వ్యతిరేకంగా నడుస్తున్న యువతను పసిగట్టి మందలించాలని సూచించారు.దూర ప్రాంతాల నుండి పల్లెటూరు ప్రాంతాల నుండి ఓరుగల్లు ట్రైసిటీలో జీవిస్తున్న యువతపై పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేకమైన నజరువేయాలని గుర్తుచేశారు.అన్నింటికన్నా ప్రాముఖ్యంగా ఓరుగల్లు ట్రై సిటీలో అనుమతులు లేకుండా నియమాలకు విరుద్ధంగా నడుస్తున్న ఓయో రూములతోపాటు ఇండ్ల మధ్యలో ఉంటున్న ఓయో రూములను తక్షణమే తొలగించి మున్సిపల్ రెవెన్యూ శాఖ అధికారులు ముందుకు వచ్చి చర్యలు చేపట్టాలని సూచించారు.ఓరుగల్లు చరిత్రకు మరపురాని ఘనత ఉందని దానిని నిలబెట్టుకోవడం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రస్తుత ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కాళోజి కళాక్షేత్రాన్ని నిర్మించుకున్న విధంగా యువత సన్మార్గ క్షేత్రాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.ఓరుగల్లు మల్టీ స్పెషాలిటీ వైద్యశాల ప్రారంభోత్సవం ఎప్పుడు అంటూ ప్రజలు వేదనతో అడుగుతున్నారన్నారు.వైద్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రజలకు ఆరోగ్యవంతమైన వైద్య సదుపాయాలను ప్రభుత్వ వైద్య సౌకర్యాలను మెరుగైన స్థాయిలో అందుబాటులోనికి తీసుకురావాలన్నారు.చిరు వ్యాపారుల జీవితాలను చిందరవందర చేసిన మొంథా తుఫాను చిరు వ్యాపారుల దుకాణాలను పూర్తిగా ధ్వంసం చేసింది అన్నారు.వాళ్లందర్నీ రక్షించుకోవాల్సిన బాధ్యత నాయకులదేనని ఎంతటి కష్టపడినా ప్రభుత్వం నుండి నిధులు రాబట్టుకొని తక్షణమే అలాంటి వాళ్లకు న్యాయం చేస్తూ చిరు వ్యాపారుల జీవితాలను నిలబెట్టాలని గుర్తు చేశారు.

# రియాజ్‌తో నాకు సంబంధం లేదు

**సోషల్ మీడియా వార్తలను ఖండించిన ఆసిఫ్**

**నిజామాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**


నిజామాబాద్‌లో కానిస్టేబుల్ ప్రమోద్ ను దారుణంగా హత్య చేసిన కరుడుగట్టిన నేరస్థుడు రియాజ్ ను పోలీసులు ఎన్ కౌంటర్ చేసిన విషయం తెలిసిందే. అయితే ఎన్ కౌంటర్ మృతుడు రియాజ్ తో తనకు ఎలాంటి పరిచయం లేదని రియాజ్ ను పట్టుకున్న ఆసిఫ్ వెల్లడించారు. కానిస్టేబుల్ ను హత్య చేసిన నిందితుడు పారిపోతుంటే పట్టుకున్నానని తెలిపారు. నాపై సోషల్ మీడియా లో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. దొంగ నోట్ల కేసు, వాహనాల దొంగతనానికి కేసులు ఉన్నాయని తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. నా పేరు పై ఒక్క వాహనం లేదు, ఒక్క పోలీస్ కేసు లేదు అని ఆసిఫ్ వెల్లడించారు. తాను మెకానిక్ ని కాదని.. తనది వెల్డింగ్ షాప్ అని వెల్డింగ్ పనులు చేస్తూ జీవిస్తున్నాని తెలిపారు. రియాజ్ ఎన్ కౌంటర్ పై ఫ్యాక్ట్ ÷రైడింగ్ కమిటీ నాపై దుష్ప్రచారం చేస్తుంది అని ఆసిఫ్ మండిపడ్డారు.

# బిల్డింగ్ అనుమతుల్లో అక్రమాలు

**కోర్టు కేసులు నడుస్తున్న భూములకు బిల్లింగ్ అనుమతులు ఇస్తున్నారు**
**భూ వివాదాలు జరగడానికి ప్రధాన కారణం అక్రమ బిల్లింగ్ అనుమతులే**
**టైటిల్ లేని భూములకు బిల్లింగ్ అనుమతులను మంజూరు చేస్తున్నారు**
**పట్టాదారుల ప్రమేయం లేదు భూమి విచారణ లేదు అనుమతులు ఎలా ఇస్తారు**
**బత్తిని శ్రీనివాసరావు భూకబ్జాలకు మున్సిపల్ అధికారులు సహకరిస్తున్నారు**
**అక్రమంగా మంజూరు చేసిన అనుమతులను తక్షణమే రద్దు పరచాలి**
**ముస్లిం పట్టదారులు పెట్టుకున్న ఆర్జికి నేటికీ విచారణ లేదు**

**కేయూ జై భీమ్ న్యూస్:-**

గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ సర్కిల్ టు కాజీపేట అధికారులు గుండ్ల సింగారం ప్రాంతంలోని సర్వే నెంబర్ 1/1 కుమార్ పల్లి శివారు ప్రాంతానికి చెందిన ముస్లిం పట్టదారుల భూమిలో బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావుల అనునాయులకు చెందిన ఎం. భారతి యెల్ల. స్రవంతి లకు అక్రమంగా బిల్లింగ్ అనుమతులను మంజూరు చేయడమే కాకుండా స్థలం విచారణ చేపట్టకుండా పట్టాదారులకు సమాచారం ఇవ్వకుండా వ్యక్తిగతంగా ఏకపక్షంగా టైటిల్ లేని అక్రమ పత్రాలకు హైకోర్టులో కేసులు నడుస్తున్నప్పటికిని వాటిని ఏమాత్రం పట్టించుకోకుండా అనుమతులు మంజూరు చేస్తూ కరుడుగట్టిన భూవివాదాలకు కారకులవుతున్నారని భూ హక్కుదారులైన పట్టదారులు తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.కేయూ పోలీస్ స్టేషన్లో ఎస్సై బొజ్జ రవీందర్ పట్టాదారులపై పలు క్రిమినల్ కేసులు కట్టడానికి బలమైన కారణం మున్సిపాలిటీ అధికారులు బత్తిని శ్రీనివాసరావు అతని అనుచరులకు మంజూరు చేసిన అక్రమ బిల్డింగ్ అనుమతులే ప్రధాన కారణమని తెలుపుతున్నారు.ఎస్సై బొజ్జ రవీందర్ తో పాటు భూ ఆక్రమణదారుడైన బత్తిని శ్రీనివాసరావు అతని అనుచరులు అక్రమంగా పొందుకున్న బిల్లింగ్ అనుమతులకు సంబంధించిన భూపత్రాలను వాటి హద్దులను వాటి లింకు దస్తావేజులను ఎక్కడ చూపించారో వాటన్నిటిని ఎవరు పరిశీలించారో ఎలా అనుమతులు మంజూరు చేశారు లిఖిత పూర్వకమైన సమాధానం చెప్పాలని పట్టదారులు డిమాండ్ చేస్తున్నారు.భూ పట్టాదారులైన ముస్లింలకు కలిగి ఉన్న హక్కులకు వ్యతిరేకంగా హైకోర్టును ఆశ్రయించిన బత్తిని శ్రీనివాసరావు అతని సంబంధిత వ్యక్తులు అట్టి కేసుల నేటి వరకు పెండింగ్ లో ఉంటుండగా కోర్టు కేసులకు సంబంధించిన వివరాలను ఎక్కడా తెలియజేయకుండా ఆన్లైన్ బిల్లింగ్ అనుమతులు అంటూ బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు యెల్ల స్రవంతి ఎం భారతి పోలీస్ అధికారులను పూర్తిగా తప్పుతోవ పట్టిస్తూ మున్సిపల్ అధికారులచే అక్రమంగా పొందుకున్న బిల్లింగ్ అనుమతులను తీసుకొని వచ్చి పట్టాదారుల భూమిలో అక్రమంగా కబ్జాలు చేపడుతుండడం 15 సంవత్సరాలుగా భూకబ్జాల పరంపరను కొనసాగిస్తూ ఇప్పటికే పట్టాదారులకు చెందిన భూమిలో నాలుగు అక్రమ బలవంతపు నిర్మాణాలను చేపట్టినారని తీవ్రంగా హెచ్చరిస్తున్నారు.మున్సిపల్ పర్మిషన్స్ కలవని అట్టి బిల్డింగ్ పర్మిషన్లలో హద్దుల ప్రకారం ఉండవలసిన భూమికి బదులుగా పట్టదారుల భూమిలో కబ్జాలు నిర్వహిస్తుండగా అట్టి భూమి పట్టదారుల ఆధీనంలో ఉన్న హక్కులు కలిగినవని బలంగా విశ్వసిస్తున్న భూపట్టాదారులు భక్తిని శ్రీనివాసరావు అతని సహచరులు అక్రమంగా కబ్జాలు చేస్తున్న భూమిలో పటదారులు వాళ్ళ పట్టా భూమిని కాపాడుకునే ప్రయత్నం చేస్తుండగా బత్తిని శ్రీనివాసరావు బత్తిని వేణుగోపాలరావు పోలీస్ అధికారులకు వాళ్లు అక్రమంగా పొందుకున్న బిల్లింగ్ అనుమతులు చూపిస్తూ పోలీస్ అధికారులను తప్పుతో పట్టిస్తూ పట్టాదారులపై దురాక్రమణంగా కఠినమైన కేసులు పెట్టిస్తున్నారని కావాలనే భూమిపైకి వస్తూ అక్రమంగా కబ్జాలు నిర్వహిస్తూ వాటికి సాకుగా సంబంధంలేని బిల్డింగ్ అనుమతులు కలవని భూపటదారులకు చెందిన కాలు స్థలంలో (1/1)పట్టాదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తూ కలవరపెడుతున్నారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హన్మకొండ జిల్లా భూ కొలతల అధికారి(అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ల్యాండ్ రికార్డ్స్) చే భూమి కొలతల కోసం హద్దులు నిర్వహించబడాల్సి ఉంటుండగా ఇరు వర్గాలకు నోటీసులు ఇచ్చాక యెల్ల స్రవంతి, బత్తిని శ్రీనివాసరావు,ఇతరులతో కలిపి హైకోర్టును ఆశ్రయించి డబ్ల్యూపి నెంబర్ 37162/2024 దివి31/12/2024 న కేసు వేసి అట్టి సర్వేను మధ్యస్థంగా నిలుపుదల చేసి వాళ్లు పొందుకున్న అక్రమ బిల్డింగ్ అనుమతులను కాపాడుకోవడం కోసం అక్రమంగా నిర్మించిన బిల్డింగులు కూల్చివేయబడకుండా ఉండడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారు.యెల్ల స్రవంతి కోర్టు కేసు నడుస్తున్న భూమిలో అక్రమంగా పొందుకున్న నాలుగు బిల్లింగ్ అనుమతులకు గాను మున్సిపల్ అధికారులు వివరణ కోసం యెల్ల.స్రవంతికి ఇచ్చిన నోటీసు ఆర్‌ఓసి నెంబర్ ఈ-248155/డబ్ల్యూ.నెంబర్.2/సర్కిల్-3/2022 కు గాను దివి28/10/2022 న సమర్పించిన రిప్లై సమాదాన పత్రం ఆధారంగా చూపెట్టుకుంటున్న భూమి హక్కులకు సంబంధించిన డాక్యుమెంట్ నెంబర్ 4851/1981హద్దులకు గాను ప్రస్తుతం అక్రమంగా నిర్మిస్తున్న ఇండ్ల స్థలానికి సంబంధించిన ట్యాంపరింగ్ చేయబడిన 1/6 పహానికి సరిపోలుస్తూ మునిసిపల్ రెవెన్యూ పోలీస్ అధికారులచే స్థల విచారణ చేపట్టి నిజమైన వాస్తవాలను వెలుగులోనికి తీసుకొచ్చి అక్రమ కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులను కఠినంగా శిక్షిస్తూ ఉండడంతో పాటు తక్షణమే అక్రమ నిర్మాణాలను కూల్చివేయాలని పట్టదారులు వేడుకుంటున్నారు.ఆర్‌ఓసి నెంబర్ సి1/05/2023 దివి15/03/2024 న కాకతీయ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ భాష ఐఏఎస్ మంజూరు చేసిన ఉత్తర్వులను పరిగణలోనికి తీసుకొని భూపట్టదారులమైన మేము మున్సిపల్ కమిషనర్ కు సమర్పించుకున్న వినతిపత్రం ఇన్ వార్డ్ నెంబర్ సీపి/ఈ276922/2/1/24 దివి02/01/2024 ఆధారంగా విచారణ చేపట్టి హైకోర్టులో కేసులు నడుస్తున్న భూములకు అక్రమంగా అనుమతులు మంజూరు చేస్తూ, రద్దు చేయబడిన పహనీలు 1/ ఏ,1/6 చూపుతూ అక్రమంగా పొందుకుంటున్న బిల్లింగ్ అనుమతులను తక్షణమే రద్దు పరుస్తూ పట్టాదారులు, భూకబ్జాదారుల సమక్షంలో ఇరువర్గాల భూపత్రాలను భూపత్రాల హద్దులను స్థల విచారణకు సరిపోలుస్తూ క్షేత్రస్థాయి విచారణ చేపట్టి అక్రమంగా కబ్జాలకు పాల్పడుతున్న వ్యక్తులపై ల్యాండ్ గ్రాఫింగ్ ఓపెన్ చేస్తూ కఠినంగా శిక్షించాలని పట్టాదారులు కోరుతున్నారు.




# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రచార జోరు
## ఇంటింటి ప్రచారంలో నాయిని, కావ్య, నవీన్ యాదవ్




**జై భీమ్ న్యూస్ (జూబ్లీహిల్స్)**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా ఈ రోజు బోరబండ డివిజన్ పరిధిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య , ఉప ఎన్నికల ఇంచార్జ్‌గా వ్యవహరిస్తున్న వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.ప్రచారంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శన చేస్తూ ప్రజలతో మమేకమై, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పథకాలను వివరించారు. నవంబర్ 11వ తేదీన జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ "హస్తం" గుర్తుకు ప్రజలు ఐక్యంగా ఓటు వేసి నవీన్ యాదవ్ ని ఘన విజయం సాధింపజేయాలని వారు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ జనహితమే మా ధ్యేయం. ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రెస్ పతాకం ఎగరనుంది. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే హస్తం గుర్తుకు ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థి వ్యతిరేక విధానాలపై ఉద్యమిద్దాం

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

జంపాల చంద్రశేఖర ప్రసాద్ 50వ వర్ధంతి సభ సందర్భంగా బుధవారం రోజున పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో పి.డి.ఎస్.యూ నిర్మాత జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ 50వ వర్ధంతి సభను హన్మకొండ ,భీమారం లో, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు గుర్రం అజయ్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికిముఖ్య వక్తగా విచ్చేసిన న పి.డి.ఎస్.యూ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలకంటి రాజేందర్ మాట్లాడుతూ దేశంలో అనేక విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని యు.జి.సి నూతన విధానాలు వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని, విసిగా వ్యాపార వ్యక్తులు కూడా ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉన్నాయని అంతేగాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు.నూతన విద్యా విధానం2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన , అంశాలను ప్రవేశపెడుతున్నదని ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యము కర్మ సిద్ధాంతాన్ని భూత వైద్యము ప్రవేశపెడుతుందని అన్నారు.కర్ణాటకలో డార్విన్ పాఠ్యాంశాన్ని తీసేస్తున్నాయని శాస్త్రీయ విద్యా విధానం కలిగి ఉండవలసినటువంటి యూనివర్సిటీలు ఈరోజు మత కల్లోలాలకు కేంద్రంగా మారుస్తున్నారని ఆయన తెలిపారు.మనం అందరం విప్లవ విద్యార్థులు అయినటువంటి జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్ లను ఆదర్శంగా తీసుకోవాలన్నారు శాస్త్రీయమైన విద్య సాధనకై పోరాడవలసిన బాధ్యత ప్రతి విద్యార్థి పై ఉన్నదన్నారు.పి.డి.ఎస్.యూ ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి మహేష్, మాట్లాడుతూ రాష్ట్రం లో రేవంత్ సర్కార్ పేదలకు విద్యార్థులు విద్యను దూరం చేసే కుట్రను చేస్తున్నారని అందులో భాగంగానే బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ శాతం కేటాయిస్తున్నారని అంతే కాకుండా విద్యార్థులకు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్మెంట్ విడుదల చేయకుండా అనేకమైన ఇబ్బందులు పెడుతున్నారని ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలలు రాష్ట్రంలో 18 వేల పైచినుకు మూతపడ్డాయని అన్నారు. కనీసం కరెంట్ లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నాయని కోచడానికి బెంచ్ లు కూడా లేవని పాఠ్యాంశాలు బోధించడానికి టీచర్స్ కూడా కరువయ్యారని పాఠశాలలో మరుగుదొడ్లు లేవని తక్షణమే రేవంత్ సర్కార్ మేల్కొని 8500 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్ ఫీజ్ రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రతి యూనివర్సిటీల అభివృద్ధికికనీసం 500 కోట్లు అయినా కేటాయించాలని మూతబడిన స్కూలను తక్షణమే రీ ఓపెన్ చేయాలని ప్రవేట్ కార్పొరేట్ ఫీజ్ దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యు నాయకులు అంకిత, పవని, సన్నీ, రమణ,రాజు,వేంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీహార్‌లో నేడు తొలిదశ పోలింగ్

**భారీగా ఏర్పాట్లు చేసిన ఎన్నికల సంఘం**

**18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో తొలిదశ ఓటింగ్**

**ఉదయం 7నుంచి సాయంత్రి 6 వరకు పోలింగ్**

**పాట్నా,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

బిహార్ అసెంబ్లీ ఎన్నికల సమరం కీలక ఘట్టానికి చేరుకుంది. నేటి తొలివడత పోలింగ్‌కు ఇసి పక్కాగా ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సిబ్బంది తమ సరంజామాతో కేటాయించిన పోలింగ్ కేంద్రాకు ప్రత్యేక వాహనాల్లో చేరుకున్నారు. రెండు విడతల పోలింగ్‌లో భాగంగా తొలి విడత పోలింగ్ 18 జిల్లాల్లోని 121 నియోజకవర్గాల్లో గురువారం జరుగనుంది. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభమై సాయంత్రం 6 గంటలతో ముగుస్తుంది. కొన్ని నక్సల్ ప్రభావిత ప్రాంతాల్లో మాత్రం ముందస్తు జాగ్రత్తగా సాయంత్రం 5 గంటలకే పోలింగ్ ముగుస్తుంది. తొలి విడత పోలింగ్ జరుగనున్న నియోజకవర్గాల్లో అందరి దృష్టి ప్రధానంగా వైశాలి జిల్లాలోని రఘోపూర్ అసెంబ్లీ నియోజకవర్గంపై ఉంది. ఇక్కడి నుంచి ఆర్జేడీ నుంచి 'మహాగఠ్‌బంధన్' ముఖ్యమంత్రి అభ్యర్థి తేజస్వి యాదవ్ పోటీ చేస్తున్నారు. రెండు సార్లు వరుసగా రఘోపూర్ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించిన ఆయన హ్యాట్రిక్ విజయం కోసం బరిలో ఉన్నారు. గతంలో ఆ నియోజకర్గానికి తేజస్వి తండ్రి లాలూప్రసాద్ యాదవ్ రెండుసార్లు, తల్లి రబ్రీదేవి మూడుసార్లు ప్రాతినిధ్యం వహించారు. ఇద్దరూ రఘోపూర్ నుంచి గెలిచే ముఖ్యమంత్రులు అయ్యారు. మహూవా నియోజకవర్గం కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. లాలూ పెద్ద కుమారుడు తేజ్ ప్రతాప్ యాదవ్ కొత్తగా ఏర్పాటు చేసిన 'జన్‌శక్తి జనతా దళ్' నుంచి పోటీ చేస్తున్నారు. ఈ ఏడాది మొదట్లో ఆర్జేడీ నుంచి తేజ్ ప్రతాప్ బహిష్కరణకు గురయ్యారు. ఇటీవల జన్‌సురాజ్ కార్యకర్త దులార్ చంద్ యాదవ్ హత్యకు గురైన మొకామా నియోజకవర్గంలోనూ ఓటర్లు ఎవరికి పట్టం కడతారనే ఆసక్తి నెలకొంది. ఈ హత్య కేసులో అరెస్టయిన అనంత్ సింగ్ మొకామా నుంచి జేడీయూ టిక్కెట్‌పై పోటీలో ఉన్నారు. ఆయన తరఫున కేంద్ర మంత్రి లలన్ సింగ్ ప్రచారం చేశారు.



కాగా, గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తారాపూర్ నియోజకవర్గంపైనా ఆసక్తి నెలకొంది. ఇక్కడి నుంచి ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు సామ్రాట్ చౌదరి పోటీలో ఉన్నారు. గురువారంనాడు పోలింగ్ జరుగనున్న తొలి విడత ఎన్నికల్లో 1,314 మంది అభ్యర్థులు తమ అదృష్టం పరీక్షించుకోనున్నారు. 3.75 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. 50,000కు పైగా పోలింగ్ స్టేషన్లను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. మహిళల కోసం 1,000కు పైగా ప్రత్యేక బూత్‌లు ఏర్పాటు చేసింది. ఓటర్ ఐడీ కార్డు లేకపోతే ఆధార్, పాన్, పెన్షన్ కార్డు, డ్రైవర్ లైసెన్స్ వంటి 11 పత్రాలు ఉపయోగించుకునే అవకాశాన్ని కేంద్ర ఎన్నికల సంఘం కల్పించింది. భద్రత కోసం పోలీసులు, కేంద్ర బలగాలతో కలిపి 50,000 వేల మందిని మోహరించింది. డ్రోన్లు, సీసీటీవీల పర్యవేక్షణలో పోలింగ్ నిర్వహణకు ఏర్పాట్లు జరిగాయి. అసెంబ్లీ ఎన్నికల పోరు ప్రధానంగా ఎన్డీయే, ఇండియా కూటమి మధ్యనే ఉంటుందనే అంచనా ఉండగా, ప్రశాంత్ కిషోర్ జన్‌సురాజ్ పార్టీ కూడా అన్ని స్థానాల్లోనూ పోటీకి దిగింది. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 8 సభల్లో పాల్గొనగా, రాహుల్ 14 సభల్లో, నితీష్ 41 సభల్లో, తేజస్వి అత్యధికంగా 96 సభల్లో పాల్గొన్నారు. కాగా, రెండో విడత పోలింగ్ 122 నియోజకవర్గాల్లో నవంబర్ 11న జరుగనుంది. నవంబర్ 14న ఫలితాలు వెలువడతాయి.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే నాగరాజు

జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)




జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా, ఎమ్మెల్యే నాగరాజు గారి ఆదేశాల మేరకు నేడు వెంగళరావు నగర్ డివిజన్ లోని జవహర్ నగర్ పరిధిలో 210, 211, 212, 213, 214, 215, 216 బూత్‌లలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కే.ఆర్ నాగరాజులి , స్థానిక ప్రజలతో మాట్లాడి నవీన్ యాదవ్ గెలుపు కోసం ప్రతి ఇంటికి చేరి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని నాయకులను ఆదేశించారు.జూబ్లీహిల్స్ అభివృద్ధి కోసం హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పదేళ్ల పాటు బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది. ప్రజలను మోసం చేసిన బీఆర్ఎస్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. పదేళ్లలో రేషన్ కార్డు ఇచ్చారాసన్న బియ్యం ఇచ్చారా డబుల్ బెడ్రూం ఇచ్చారా అని ప్రజలను అడిగితే ప్రజలే లేదు అని చెబుతున్నారు. కాంగ్రెస్ పార్టీ పేదవారికి అండగా నిలిచే పార్టీ.సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారు. కానీ బీఆర్ఎస్ నేతలు పదేళ్లు దోచుకున్నారు.ఆ దోపిడి భరించలేక ప్రజలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వాన్ని తిరిగి తీసుకొచ్చారు అభివృద్ధి,సంక్షేమం అంటే కాంగ్రెస్ పార్టీనే జూబ్లీహిల్స్ ప్రజల్లో వస్తున్న ఆదరణ చూస్తుంటే నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుస్తారని నాకు నమ్మకం ఉంది. యువ నాయకుడైన మా అభ్యర్థి నవీన్ యాదవ్ ని ఇక్కడి ప్రజలు గెలిపించి కాంగ్రెస్ జెండాను ఎగురవేస్తారని నాకు పూర్తి విశ్వాసం ఉంది అన్నారు. నవంబర్ 11న జరిగే ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ చేతి గుర్తుకి మీ అమూల్యమైన ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు, ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# రాజులకొత్తపల్లి పెద్ద చెరువు కట్ట మరమ్మతులు ఎప్పుడు?

**ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వరిపల్లి అనిల్ కుమార్**

**తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర యువ నాయకులు**

**జై భీమ్ న్యూస్, (మహబూబాబాద్)**



నెల్లికుదురు ,రాజులకొత్తపల్లి గ్రామంలోని పెద్ద చెరువు కట్ట గత సంవత్సరం సెప్టెంబర్‌లో భారీ వర్షాల ప్రభావంతో అయిదు చోట్ల తెగిపోయింది. ఈ సమస్యను పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధులకు తెలియజేసినప్పటికీ ఇప్పటి వరకు మరమ్మతులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చెరువు కట్ట తెగిపోవడం వల్ల గత ఏడాది నుంచి వరుసగా మూడు పంటలు నష్టపోయాయి. చెరువు కింద ఉన్న వ్యవసాయ భూముల్లో నీరు లేక రైతులు 10 కోట్లకు పైగా నష్టపోయారు.ఈ నష్టానికి కారకులు ఎవరు? ప్రభుత్వం రైతుల కష్టాల పట్ల పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.వరిపల్లి అనిల్ కుమార్ తెలిపారు. రైతుల జీవనాధారం దెబ్బతింటున్న ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తొలుత స్థానిక స్థాయిలో, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించి ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని టీ.ఆర్.పి యువ నాయకులు వరిపల్లి అనిల్ కుమార్ ప్రకటించారు.

# తప్పుడు వార్తలపై అనిత ఆగ్రహం

**వైసిపీ తీరును ఖండించిన హోంమంత్రి**

అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్): కూటమి ప్రభుత్వంపై తప్పుడు వార్తలు రాయడంపై సాక్షి మీడియా, వైసీపీకి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత గట్టి వార్నింగ్ ఇచ్చారు. ప్రజలను తపపుదోవ పట్టించే వార్తలు రాస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. సాక్షి పత్రికలో ప్రైవేట్ స్కూల్ బాలికపై లైంగిక దాడి అని వార్త ఇచ్చారని.. అదే వార్తపై ఇవాళ(బుధవారం) బాలిక కాదు.. వివాహిత అని రాశారని మండిపడ్డారు. ఆ తర్వాత కూడా వైసీపీ ట్విట్టర్ హ్యాండిల్‌లో బాలికపై లైంగిక దాడి అని ఎందుకు ప్రచారం చేస్తున్నారని ప్రశ్నల వర్షం కురిపించారు. బుధవారం సచివాలయంలో మీడియాతో హోంమంత్రి అనిత మాట్లాడారు. శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలో జరిగిన తొక్కిసలాటపై కూడా వైసీపీ తన ట్విట్టర్ ఖాతాలో కూడా కల్పిత వార్తలు రాసిందని ధ్వజమెత్తారు. బాలికల మాన ప్రాణాలు, చావుల మీద ఎందుకు ఇలాంటి పోస్టులు పెడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సద్విమర్శలు చేయాలి.. కానీ అబద్ధపు ప్రచారాలు వద్దని హితవు పలికారు. ప్రతి అంశంలోనూ సాక్షి, వైసీపీలు గోతికాడ నక్కలులాగా ఎదురుచూస్తున్నాయని ఎద్దేవా చేశారు. చాలా సెన్సిటీవ్ అంశాలకి సంబంధించి వైసీపీ, సాక్షి మీడియా తప్పుడు వార్తలు రాయడంపైన తాము చర్చించామని పేర్కొన్నారు. తప్పుడు వార్తలు రాస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు.

# హైడ్రా పనులకు నీరాజనం





**దుష్ప్రచారాన్ని తిప్పి కొడుతున్న కాలనీవాసులు**
**భారీ ర్యాలీలు.. ప్లకార్డులతో ప్రదర్శనలు**

**జై భీమ్ న్యూస్ (హైదరాబాద్)**

హైడ్రాపై కొంతమంది కావాలని చేస్తున్న దుష్ప్రచారాన్ని కాలనీ, బస్తీవాసులు తిప్పి కొడుతున్నారు. పేద, మధ్యతరగతి, సామాన్య ప్రజానీకం గొంతుగా మారిన హైడ్రాకు నగర ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. హైడ్రా వల్ల జరిగిన మేలును వివరిస్తూ ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ప్లకార్డులు చేతపట్టుకుని హైడ్రా జిందాబాద్ అంటూ నినదిస్తున్నారు. మంగళవారం అంబర్‌పేటలోని బతుకమ్మ కుంట చెంత వాకింగ్ చేసిన వారు హైడ్రా పనులను కీర్తిస్తే.. బుధవారం మణికొండ మర్రి చెట్టువద్ద దాదాపు 15 కాలనీల వారు ర్యాలీ నిర్వహించారు. మణికొండ మున్సిపాలిటీలో రూ. వెయ్యి కోట్లకు పైగా విలువైన పార్కులను కాపాడి నగర ప్రజలకు ప్రాణవాయువును అందించారంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. నెక్నాంపూర్ విలేజ్, తిరుమల హిల్స్ నుంచి చిన్నా పెద్ద వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. ఖాజాగూడ ప్రశాంతి హిల్స్‌లో హైడ్రా కాపాడిన పార్కుల్లో మొక్కలు నాటారు. కొండాపూర్‌లోని రాఘవేంద్ర కాలనీలో ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్స్ కాలనీలో 4300 గజాల ప్రజావసరాలకు ఉద్దేశించిన స్థలాలను కాపాడారంటూ ర్యాలీ నిర్వహించారు. అలాగే రాఘవేంద్ర కాలనీలో 2000 గజాల పార్కును కాపాడినందుకు అభినందన సభ ఏర్పాటు చేశారు.నినాదాలతో నిలదీత.. ఒకరిద్దరి స్వార్థ ప్రయోజనాలకోసం వందలమంది నష్టపోవాలా...? హైడ్రాతో లక్షలాది మందికి న్యాయం జరిగిందంటూ అభినందించారు. కొంతమంది ధనదాహంతో కబ్జాలు చేసి రూ. కోట్లు గడించాలని చూసేవారి ఆటలు ఇక చెల్లవు అని హైడ్రా నిరూపించింది. హైడ్రా లేకుంటే ఈ పార్కులు కాపాడగలిగేవాళ్లమా, చెరువులు కబ్జాలు కాకుండా చూడగలమా అంటూ నినదించారు. ఈ ఏడాది ఎడతెరిపి లేకుండా వర్షాలు పడితే.. వరద కష్టాలు లేకుండా చేసింది హైడ్రా అంటూ కీర్తించారు. దశాబ్దకాలంగా పేరుకుపోయిన పూడికను తొలగించడంతో నగరంలోని నాలాల ద్వారా వరద నీరు సాఫీగా సాగిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు.వర్షం వస్తే వరుణిడితో సమానంగా పోటీపడి రహదారులపై కాపుకాసి వరదకష్టాలు తీర్చిన హైడ్రా ఉండాల్సిందే అంటూ నినదించారు. ప్రాణవాయువును అందించే పార్కులను కాపాడి నగర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన హైడ్రా అంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వరదలు లేని నగరం హైడ్రాతోనే సాధ్యం అంటూ నినదించారు. కబ్జాదారుల విధ్వంశం ఆగాలంటే హైడ్రా ఉండాల్సిందే.ఆపద ఏదైన హైడ్రా ఆపన్న హస్తం అంటూ చిన్నా పెద్దా కొనియాడారు.దుష్ప్రచారం తగదు.హైడ్రాపై దుష్ప్రచారం తగదని పలువురు ఈ సందర్భంగా హితవు పలికారు. కొంతమంది స్వార్థానికి అందరూ బలి కావద్దని అన్నారు. ఇటీవల పాతబస్తీ చాంద్రాయణగుట్టలోని హాఫీజ్ బాబా నగర్లో హైడ్రా ఎలాంటి కూల్చివేతలు చేపట్టలేదు. రహదారి విస్తరణలో భాగంగా ఇప్పటికే ఆ మార్గంలో ఉన్న భవనాలకు నష్టపరిహారం కూడా చెల్లించడమైంది. రహదారి విస్తరణతో పాటు నాలా పనుల వల్ల అర్నా గ్రామర్ స్కూల్ బిల్డింగ్ ను జి.హెచ్.ఎం.సి తొలగించింది. దీనిని కూడా హైడ్రాకు ఆపాదించి సామాజిక మాధ్యమాల్లో ప్రసారం చేయడాన్ని కూడా పలువురు ఈ సందర్భంగా గుర్తు చేశారు. రాజకీయాలకు అతీతంగా హైడ్రా పని చేస్తున్న విషయం పలు సందర్భాల్లో నిరూపితమైందని పేర్కొన్నారు. దశాబ్దాల సమస్యలను గంటల్లో రోజుల్లో పరిష్కరించే సత్తా ఉన్నహైడ్రాకు మేమంతా అండగా ఉన్నామని.. నగర ప్రజలు ఇప్పటికే హైడ్రాతో కలిసి పని చేస్తున్నారని పలువురు తెలిపారు.

## వరదల్లో కొట్టుక వచ్చిన బ్రాస్లెట్

**బ్రాస్లెట్ పోగొట్టుకున్న వారు హనుమకొండ పోలీస్ స్టేషన్ సంప్రదించగలరు - ఇన్స్పెక్టర్ మచ్చ శివకుమార్**

**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**



గత నెల 30వ తారీకు వచ్చిన వరదల్లో అలంకార్ ప్రాంతంలో రవి అనే వ్యక్తికి చేతి బంగారు బ్రాస్లెట్ దొరికినది, అతను స్థానిక హనుమకొండ పోలీస్ స్టేషన్ లో అప్పగించినాడు. ఎవరైనా తమ బ్రాస్లెట్ ని పోగొట్టుకున్నట్టయితే హనుమకొండ పోలీస్ స్టేషన్ కి వచ్చి, సరైన ఆధారాలు చూపించి తీసుకెళ్లగలరని సిఐ తెలిపారు. నిజాయితీకీ, మానవత్వానికి మారు పేరైనా రవి ని సీ.ఐ, ఎస్.ఐ లు పోలీస్ సిబ్బంది అభినందనదించారు.

## స్నేహబంధం చాటిన,చిన్ననాటి స్నేహితులు



**జై భీమ్ న్యూస్ (హన్మకొండ)**

కమలాపూర్ మండలంలోని శనిగరం గ్రామంలో దేశిని సురేష్ గౌడ్ అనారోగ్య కారణాలతో అకాల మృతి చెందారు. అతని అకాల మృతితో కుటుంబ సభ్యులు అనాధాలుగా మారారు. ఇది గమనించిన సురేష్ పదవ తరగతి బ్యాచ్ 1997-98 సంవత్సరమునకు చెందిన తన చిన్ననాటి స్నేహితులు మృతుని కుటుంబానికి తమ వంతు ఆర్థిక సహాయంగా 30,000 వెయ్యిల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తూ సురేష్ కుటుంబానికి ప్రగాఢసానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జగదీశ్వర్ , రామారావు,మధు,కుమారస్వామి, కవిత,శ్రీదేవి,ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఊరగుట్టపై అఖండ జ్యోతి ప్రజ్వలన

**దీపం వెలిగించిన ఈవో,ఆలయ చైర్మన్**
**అద్భుత దృశ్యాన్ని చూసి పులకించిన భక్తజనం**



**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**

కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని మల్లికార్జునస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో భాగంగా బుధవారం గ్రామ సమీపంలోనిదేవుడిగుట్టపై అఖండ దీపజ్యోతిని ఏర్పాటు చేసి శోడష ఉపచారాలు చేసి అఖండ జ్యోతిని ఏర్పాటు చేయగా అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ ఈవో కందుల సుధాకర్, ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ లు కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం గ్రామంలోని ఆలయ ప్రాంగణంలో జ్వాల తోరణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ఎస్సై శ్రీనివాస్, ఆలయ ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ముఖ్య అర్చకుడు ఐనవోలు మధుకర్‌శర్మ, వేద పండిత్ గట్టు పురుషోత్తంశర్మ, అర్చకులు, మధుశర్మ, నరేషశర్మ, బానుప్రసాద్, ఉప్పుల శ్రీనివాస్, సిబ్బంది కిరణ్, మధు, శ్రీకాంత్, కన్నయ్య, రాజులు, భక్తులు పాల్గొని దర్శించుకున్నారు.

## నకిలీమద్యం కేసులో చట్టం తనపని తాను చేసింది

**వైకాపా విమర్శలను తిప్పికొట్టిన మంత్రి సవిత**

అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):నకిలీ మద్యం కేసులో చట్టం తన పని తాను చేసుకుపోయిందని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత చెప్పారు. కల్తీ మద్యం కేసును సీబీఐకి అప్పగించాలని జోగి రమేశ్ కోరడం హాస్యాస్పదమన్నారు. జోగి రమేశ్ అరెస్టును వైకాపా నేతలు కావాలనే రాజకీయం చేస్తున్నారని ఆరోపించారు. వైకాపా హయాంలో మాదిరిగా ఎవరినీ కూటమి ప్రభుత్వం అకారణంగా అరెస్టు చేయడం లేదని గుర్తు చేశారు. బాబాయి గొడ్డలి పోటు కేసును సీబీఐకి అప్పగించాలని వైకాపా ఎందుకు కోరడం లేదని ప్రశ్నించారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో బీసీ నేతలపై అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేశారని గుర్తు చేశారు. ఆ పార్టీ నేతలు చేస్తున్న డైవర్షన్ పాలిటిక్స్‌ను ప్రజలు నమ్మడం లేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు. విజయవాడ బీసీ సంక్షేమ భవన్లో మంత్రి సవిత మీడియా సమావేశంలో మాట్లాడుతూ.... కూటమి ప్రభుత్వం బీసీలకు తొలి నుంచీ పెద్దపీట వేసిందని గుర్తు చేశారు. తుపాను అంతా వెళ్లాక జగన్ మోహన్ రెడ్డికి హఠాత్తుగా రైతులు గుర్తొచ్చారని విమర్శించారు.

## బాలకృష్ణ స్పీచ్ విన్నాక అసెంబ్లీకి వెళ్లడం అవసరమా?

**దానిబదులు ప్రజల్లోకి వెళ్లడమే మేలు**
**వైకాపా అదే చేస్తోందన్న బొత్స**

**విజయనగరం,నవంబర్5(జై భీమ్ న్యూస్) :**

అసెంబ్లీ జరుగుతున్న విధానం, బాలకృష్ణ స్పీచ్ చూసిన తర్వాత ఎవరైనా సభకు వెళ్తారా? అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు .. అసెంబ్లీ వేదికగా నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యల తర్వాత ఎటువంటి చర్యలు తీసుకున్నారో ఇప్పటికీ చెప్పలేదన్నారు.. అటువంటి సభకు వెళ్లి మాట్లాడటం కంటే.. ప్రతిపక్షంగా జనం దగ్గరకు వెళ్లి చెప్పడమే కరెక్ట్.. మేం అదే చేస్తున్నాం అన్నారు.. ఇక, సభకు రాని ఎమ్మెల్యేల మీద చర్యలు తీసుకుంటామని చెబుతున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు.. ఎందుకు ఆ పని చేయడం లేదు..? అని ప్రశ్నించారు. డేటా సెంటర్ల విషయంలో మా విధానం మొదటి నుంచి క్లియర్ అన్నారు ఎమ్మెల్సీ బొత్స.. రామ్మోహన్ నాయుడుకి భోగాపురం ఎయిర్ పోర్టు అంశం కోతికి కొబ్బరికాయ దొరికినట్టు దొరికింది.. రోజూ ఎయిర్ పోర్టుకు వెళ్లి పరిశీలించి వస్తున్నట్టు ఫోటోలు వస్తున్నాయి.. అదే మైన ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిర్మిస్తుందా అని ప్రశ్నించారు.. ఎయిర్ పోర్ట్ విజిట్ లు తగ్గించి అప్రోచ్ రోడ్లు, 6 లైన్స్ రోడ్స్ నిర్మాణం పూర్తి చేయడంపై దృష్టి సారించండి అని సలహా ఇచ్చారు.. విశాఖ పెట్టుబడిదారుల సదస్సుకు వచ్చే వాళ్లకు రుషికొండలో హోస్ట్ చేయమని నా సూచన? రుషికొండలో బిల్డింగ్ పెచ్చులు ఊడిపోవడం అంశం సీజ్ ది షిప్ లాంటిదే అంటూ ఎద్దేవా చేశారు బొత్స సత్యనారాయణ.. మరోవైపు, మొంథా తుఫాన్ వల్ల జరిగిన పంట నష్టంపై స్పందించిన ఎమ్మెల్సీ బొత్స.. ఇన్సూరెన్స్ లను ప్రభుత్వం చెల్లించి ఉంటే రైతుకు నూటికి నూరు శాతం నష్టం భర్తీ అయ్యేది.. ఈ క్రాప్ విధానం రద్దు చేసి రైతులనే ఇన్సూరెన్స్ కట్టుకో మని వదిలేయడంతో ఎక్కువ మంది నష్టపోతున్నారు అని తెలిపారు.. వైసీపీ హయాంలో రైతుల తరఫున ప్రతీ పైసా ఇన్సూరెన్స్ మేం చెల్లించాం.. వైసీపీ హయాంలో 7 వేల కోట్లు మద్దతు ధర రూపంలో చెల్లించాం.. ఈ ప్రభుత్వంలో ఆ విధానం ఎక్కడైనా అమలైందా..? అని ప్రశ్నించారు బొత్స.. ఇక, అక్రమ మద్యం కేసులో జోగి రమేష్ పై నన్ను అడిగితే సంబంధం లేదనే చెబుతాను.. ఒక వర్గం మీడియా కట్టు కథనాలుగానే భావిస్తున్నాను.. వైజాగ్ డ్రగ్స్ మీద మొదటి నుంచి నా విధానం క్లియర్.. మూడు సార్లు ఈ అంశంపై నేను మాట్లాడాను, సీబీఐకి, హోం శాఖకు లేఖలు కూడా రాశాను.. ప్రభుత్వ వైఫల్యం బయటపడిన ప్రతీసారి డైవర్ట్ చేసే ప్రయత్నం చేయడం అలవాటుగా మారిందని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు.

## పరిశ్రమలతో యూనివర్సిటీల అనుసంధానం

అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):ఉన్నత విద్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ స్పెషల్ ఫోకస్ పెట్టారు. ఇందులో భాగంగా ఉన్నత విద్యపై సచివాలయంలో మంత్రి లోకేష్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు మంత్రి లోకేష్. యూనివర్సిటీలకు సంబంధించి యూనిఫైడ్ యాక్ట్‌ను రూపొందించాలని దిశానిర్దేశం చేశారు మంత్రి లోకేష్. ఉన్నత విద్యలో పాఠ్యప్రణాళిక ప్రక్షాళనకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఐటీఐలు, యూనివర్సిటీలను నవంబరులోగా పరిశ్రమలతో అనుసంధానించాలని సూచించారు. కేజీ నుంచి పీజీ వరకు స్టూడెంట్ ట్రాకింగ్ వ్యవస్థను సమర్థంగా రూపొందించాలని ఆజ్ఞాపించారు. యూనివర్సిటీలు, ట్రిపుల్ ఐటీల్లో వందశాతం ప్రాంగణ నియామకాలకు చర్యలు తీసుకోవాలని మార్గనిర్దేశర చేశారు మంత్రి లోకేష్. ఈ నెల 27వ తేదీన సింగపూర్‌కు ఉత్తమ ఉపాధ్యాయులు వెళ్తారని స్పష్టం చేశారు. డిసెంబర్ 5వ తేదీన మెగా పీటీఎంకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. పాఠశాలల్లో పరిశీలనకు డీఈఓలు, ఎంఈఓలు క్షేత్రస్థాయికి వెళ్లాల్సిందేనని మంత్రి నారా లోకేష్ ఆదేశాలు జారీ చేశారు.

## పోక్సో కోర్టు సంచలన తీర్పు

**మైనార్ బాలికపై పదేపదే అత్యాచారం**
**నిందితుడికి సహకరించిన బాలిక తల్లి**
**ఇద్దరికి 190 ఏళ్ల జైలుశిక్ష విధింపు**

**తిరువనంతపురం,నవంబర్5(జై భీమ్ న్యూస్) :**

కేరళలోని మంజేరిలోని ప్రత్యేక లైంగిక నేరాల నుంచి బాలల పరిరక్షణ కోర్టు సంచలన తీర్పునిచ్చింది. మైనర్ బాలికపై పదేపదే లైంగిక దాడికి పాల్పడినందుకు ఒక జంటకు చెరో 180 ఏళ్ల కఠిన కారాగార శిక్ష విధించింది. 2019 నుంచి 2021 మధ్యకాలంలో నిందితులైన మహిళ, ఆమె భర్త కలిసి దారుణానికి పాల్పడ్డారు. మొదటగా బాధితురాలి తల్లి తన భర్తను విడిచిపెట్టిన తర్వాత ఈ దారుణమైన కేసు వెలుగులోకి వచ్చింది. తిరువనంతపురంలో ఉన్నప్పుడు నిందితురాలు ఆమె భర్తతో పరిచయం పెంచుకుని ఆ తర్వాత తన చిన్న కుమార్తెతో సహా అతనితో పారిపోయింది. ఆ తర్వాత డిసెంబర్ 2019 -అక్టోబర్ 2021 మధ్య ఈ ముగ్గురూ పాలక్కాడ్, మలప్పురం జిల్లాల్లో అద్దె ఇళ్లలో నివసించారు. ఈ సమయంలోనే ఆ వ్యక్తి బాలికపై పలుమార్లు లైంగిక దాడికి పాల్పడ్డాడు. తల్లి కేవలం ప్రేక్షకురాలుగా ఉండటమే కాకుండా.. ఈ నేరాలకు సహకరించినట్లు నిర్ధారణ అయింది. ప్రాసిక్యూటర్లు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఆ మహిళ తన కుమార్తెకు బలవంతంగా మద్యం తాగించి, బెదిరింపులకు పాల్పడిందని.. అమ్మాయి మెదడులో చిప్ అమర్చారని, నువ్వు ఈ దారుణాన్ని ఎవరికైనా చెబితే తమకు తెలిసిపోతుందని ఆ బాలికను భయపెట్టినట్లు ప్రాసిక్యూషన్ తెలిపింది. దీనితో కోర్టు ఇద్దరికి చెరో 180 ఏళ్ల జైలు శిక్షతో పాటు.. ఇద్దరు దోషులకు చెరో రూ.11.75 లక్షల జరిమానా కూడా విధించింది. ఒకవేళ జరిమానా చెల్లించడంలో విఫలమైతే వారి జైలు శిక్షకు మరో 20 నెలలు చేరుతుందని వెల్లడించింది. కోర్టు ఈ శిక్షను పేర్కొంటూ.. చట్టంలోని వివిధ నేరాలకు గాను నిందితులు ఏకకాలంలో అనేక 40 ఏళ్ల శిక్షలను అనుభవించాలని ఆదేశించింది. దీని ద్వారా మొత్తం శిక్ష 180 సంవత్సరాలుగా మారింది. బాధితురాలికి మద్దతుగా, నిందితుల నుంచి వసూలు చేసిన జరిమానాలను ఆ బాలికకు చెల్లించాలని కోర్టు ఆదేశించింది. అంతేకాకుండా ప్రభుత్వ సర్వైవర్ అసిస్టెన్స్ స్కీమ్ కింద ఆమెకు అదనపు ఆర్థిక సహాయం అందించాలని జిల్లా న్యాయ సేవల అథారిటీని ఆదేశించింది.ం

## విఆర్‌లో ఉన్న పోలీసులకు జీతాలురావడం లేదు

**హైకోర్టులో పిల్ దాఖలు చేసిన ఎంపి గురుమూర్తి**

**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

వీఆర్‌లో ఉన్న పోలీస్ అధికారులకు జీతాలు రావడం లేదని వైసీపీ ఎంపీ గురుమూర్తి ఆంధ్రప్రదేశ్ హై కోర్టులో పిల్ వేశారు. ఎంపీ గురుమూర్తి వేసిన పిటిషన్‌పై బుధవారం చీఫ్ జస్టిస్ ధర్మాసనం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా న్యాయస్థానం పలు ప్రశ్నలని ఎంపీకి సంధించింది. పోలీస్ సేవలను ఎక్కడ వినియోగించుకోవాలో పోలీసుశాఖకు బాగా తెలుసని చెప్పుకొచ్చింది. పోలీసులకు ఫలానా విధులని అప్పగించాలని తాము ఎలా ఆదేశించగలమని ధర్మాసనం ప్రశ్నించింది. జీతాలు రాకుంటే ఆ పోలీసులే నేరుగా కోర్టును ఆశ్రయించవచ్చు కదా..? అని అడిగింది. పోలీసుల తరపున వైసీపీ ఎంపీ గురుమూర్తి ఎలా పిల్ దాఖలు చేస్తారని ప్రశ్నించింది. వీఆర్‌లో ఉన్న పోలీసులు ఎదుర్కొంటున్న సమస్యలను లేవనెత్తుతూ పోలీస్ అధికారుల సంఘం లేదా జీతాలు అందని పోలీసులు ఎవరూ తమను ఆశ్రయించలేదని హైకోర్టు గుర్తు చేసింది. మార్గదర్శకాలు అమలు చేయకుంటే కోర్టు ధిక్కరణ చర్యలు ప్రారంభించే అధికారం తమకు లేదని పేర్కొంది ధర్మాసనం. అయితే, పేద, అణగారిన వర్గాల గొంతుకను వినిపించేందుకే పిల్ వేసినట్లు వైసీపీ ఎంపీ గురుమూర్తి హైకోర్టుకు తెలిపారు. పోలీసులు ఆ నిర్వచనం పరిధిలోకి రారని తేల్చిచెప్పింది. సుప్రీంకోర్టు ఆదేశాల అమలుకు తగిన వేదికను ఆశ్రయించాలని పిటిషనర్‌కు సూచించింది. ఈ నేపథ్యంలో పిల్‌ను కొట్టివేసింది ధర్మాసనం. ఈ మేరకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకూర్, జస్టిస్ చల్లా గుణరంజన్‌తో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

# గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ






**25 లక్షల ఓట్లు నకిలీవేనని గుర్తించాం: రాహుల్**

**న్యూఢిల్లీ,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

బిహార్ ఎన్నికల వేళ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి అధికార బీజేపీ, ఎలక్షన్ కమిషన్‌లపై విరుచుకుపడ్డారు. గతేడాది హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో భారీ స్థాయిలో ఓట్ల చోరీ జరిగిందని ఆరోపించారు. 100 శాతం పక్కా ఆధారాలతో ఈ ఆరోపణలు చేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ గెలుపును ఓటమిగా మార్చేందుకు వ్యవస్థాగత స్థాయిలో అవకతవకలు చోటుచేసుకున్నాయని అన్నారు. హర్యానాలో రెండు కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారిలో 25 లక్షల ఓట్లు నకిలీవే' అంటూ ఢిల్లీలో తాజాగా నిర్వహించిన పత్రికా సమావేశంలో సంచలన ఆరోపణలు చేశారు. తన బృందం 5.21 లక్షల డూప్లికేట్ ఓటన్లు గుర్తించిందని అన్నారు. హర్యానాలోని ప్రతి ఎనిమిది ఓట్లలో ఒకటి నకిలీనేనని స్పష్టం చేశారు. తన ఆరోపణలపై ఓ పవర్‌పాయింట్ ప్రెజెంటేషన్ కూడా ఇచ్చారు. ఒక బ్రెజిల్ నటి ఫొటోతో, సీమా, స్వీటీ, సరస్వతి వంటి పలు పేర్లతో ఏకంగా 22 సార్లు నకిలీ ఓట్లు వేశారని అన్నారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఎలక్షన్ కమిషన్ వర్గాలు రాహుల్ గాంధీ ఆరోపణల్ని కొట్టిపారేశాయి. ఎన్నికల సమయంలో ఓటర్ జాబితాపై ఒక్క అప్పీల్ కూడా రాలేదని గుర్తు చేశాయి. హర్యానాలో 90 అసెంబ్లీ సీట్లు ఉన్నాయి. అయితే, పంజాబ్ హర్యానా హైకోర్టులో మాత్రం కేవలం 22 ఎన్నికలకు సంబంధించిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. అంటే, ఎన్నికల ఫలితాలకు న్యాయపరమైన సవాళ్లు పరిమితమ నేందుకు ఇది సూచన అని ఈసీ వర్గాలు కామెంట్ చేస్తున్నాయి.

# వేయిస్తంభాల గుడిలో కార్తీక పౌర్ణమి వేడుకలు

**లక్షదీపోత్సవం నిర్వహించిన అర్చకులు**
**వేలాదిగా తరలివచ్చిన భక్తులు**

**హనుమకొండ,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

చారిత్రక వేయిస్తంభాల దేవాలయంలో కార్తిక పౌర్ణమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా బుధవరం లక్ష వత్తులతో లక్ష దీపోత్సవం నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి రుద్రేశ్వరస్వామికి మంగళవాయిద్యసేవ, ఉత్తిష్టగణపతికి హరిద్రాకుంకుమా విలేపన అభిషేకం, రుద్రేవ్వరస్వామికి అఘోరపశు పత ఏకాదశ రుద్రాభిషేకం, 108 లీటర్ల పుట్టతేనేతో మధుక్షీరాభిషేకం, వెయ్యిమంది భక్తులకు, నమక, చమకాదులతో, రుద్ర అధ్యయములతో సామూహిక రుద్రాభిషేకాలు నిర్వహించారు. సుమారు 30వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారని ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. నాగపుట్టల వద్ద ఉసిరిక, తులసీ, మారేడు, వృక్షాల కింద మహిళలు ముగ్గులు వేసి తమ కోరికలు నెరవేర్చాలని దీపాలు వెలిగించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో అందించిన ఉచిత మట్టి ప్రమిదలు, వత్తులు, నువ్వుల నూనెతో లక్ష దీపోత్సవాన్ని నిర్వహించారు. నగరపాలక సంస్థ మేయర్ గుండు సుధారాణి, ఆర్యవైశ్య మహాసభ నాయకులు గట్టు మహేష్‌బాబు, కొమ్మ పూజ నిర్వహించి లక్ష దీపోత్సవాన్ని ప్రారంభించారు. 'స్వామివారిని దర్శించుకున్నవారిలో హనుమకొండ ఏసీపీ నర్సింహారావు, మాజీ జడ్పీ ఛైర్మన్ సాంబారి సమ్మారావు, హనుమకొండ, వరంగల్ ప్రధాన కోర్టు జడ్జీలు, సీఎంఆర్ జనరల్ మేనేజర్ కృష్ణమూర్తి, ప్రముఖ ఇంజినీర్ రమేశ్, ప్రముఖ వ్యాపారవేత్త శ్రీనివాస్ గుప్తా, హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్ స్వామివారిని దర్శించుకని అభిషేకాలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారి అనిల్‌కుమార్ వేడుకలను పర్యవేక్షించారు.

# ఆకాశంలో అద్భుతం

**సూపర్ మూన్ ఆవిష్కృతం**

**హైదరాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం ఆకాశంలో అద్భుతం ఆవిష్కృతమైంది. నవంబర్ 5వ తేదీ ఆకాశంలో చంద్రుడు సాధారణంగా కంటే పెద్దగా.. మరింత ప్రకాశవంతంగా కనిపించాడు. బుధవారం సాయంత్రం సరిగ్గా 6.49 గంటలకు చందమామ ఈ కనువిందు చేశాడు. దీనినే బీవర్ సూపర్ మూన్ అని పిలుస్తారు. పౌర్ణమి సమయంలో చంద్రుడు తన కక్ష్యలో తిరుగుతూ భూమికి అత్యంత సమీపంలోకి చేరడంతో ఈ అద్భుతం జరిగింది. ఈ సూపర్ మూన్ వేళ.. చంద్రుడు మాములు కంటే 13 శాతం పెద్దగా.. 30 శాతం ప్రకాశవంతంగా కనిపించాడు. ఈ సారి భూమికి చంద్రుడు మరింత దగ్గరగా వచ్చాడు. ఈ సూపర్ మూన్ ఈ ఏడాదిలో ఏర్పడిన రెండోది. చంద్రుడు.. భూమి చుట్టూ తిరిగే కక్ష్య పూర్తిగా వృత్తాకారంలో ఉండదు. కానీ కక్ష్యలో తిరిగే సమయంలో భూమికి చంద్రుడు దగ్గరగా.. దూరంగా వెళుతుంటాడు. ఈ పౌర్ణమి వేళ.. చంద్రుడు తన కక్ష్యలో భూమికి సమీపానికి వచ్చినప్పుడు సూపర్ మూన్ అని పిలుస్తారు. ఈ సమయంలో భూమికి చంద్రుడు దాదాపు 3,57,000 కిలోమీటర్ల దూరంలో ఉంటారు. ఈ నేపథ్యంలో సాధారణ పౌర్ణమి కంటే చంద్రుడు పెద్దగా కనిపించాడు. చంద్రుడు చేరుకునే సమయంలో భూమి చుట్టూ దీర్ఘవృత్తాకార కక్ష్యకు సమీపంలో ఉన్న పెరజీ వద్ద సూపర్ మూన్ సంభవిస్తోంది.




# గవర్నర్ జస్టిస్ నజీర్‌కు లా డాక్టరేట్

**అభినందనలు తెలిపిన సిఎం చంద్రబాబు**



**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం నుంచి ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ ప్రతిష్టాత్మక డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని అందుకున్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. ఈ గౌరవం.. చట్టం, న్యాయం, ప్రజాసేవలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ చేసిన కృషిని ప్రతిబింబిస్తోందన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌ను సీఎం చంద్రబాబు అభినందనలతో ముంచెత్తారు. ఈ మేరకు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. ఈ ఎక్స్ ఖాతాకు గవర్నర్ ఏపీ అంటూ ట్యాగ్ చేసి.. ఈ పోస్ట్ చేశారు. బుధవారం హుబ్లీలోని నవనగర్‌లో కర్ణాటక రాష్ట్ర న్యాయ విశ్వవిద్యాలయం.. ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్‌కు ఆ రాష్ట్ర గవర్నర్ థావర్ చంద్ గెహ్లాట్ చేతుల మీదగా డాక్టర్ ఆఫ్ లాస్ డిగ్రీని ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ రాష్ట్రానికి చెందిన పలువురు మంత్రులు, ఉన్నతాధికారులతో పాటు యూనివర్శిటీ అధికారులు పాల్గొన్నారు. గతంలో సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ అబ్దుల్ నజీర్ పని చేశారు. ఆ పదవి నుంచి రిటైర్ అయిన తర్వాత ఏపీ గవర్నర్‌గా జస్టిస్ అబ్దుల్ నజీర్ బాధ్యతలు చేపట్టారు.

# తమ్ముళ్లూ..క్రమశిక్షణతో పనిచేయండి

**పార్టీ నేతలతో పల్లా టెలి కాన్ఫరెన్స్**

**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

తెలుగు తమ్ముళ్లు క్రమశిక్షణతో పని చేయాలని తెలుగుదేశం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఆదేశాలు జారీ చేశారు. నేతలు ఎవరైనా పార్టీ లైన్ దాటి వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో ఇకపై ప్రతి శుక్రవారం గ్రీవెన్స్ నిర్వహించాలని సూచించారు. బుధవారం అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో పార్టీ నాయకులతో పల్లా శ్రీనివాసరావు టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తెలుగు తమ్ముళ్లకి పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈనెల15వ తేదీలోపు గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ కమిటీల వరకు నియామకాలు పూర్తి చేయాలని హుకుం జారీ చేశారు. కూటమి నాయకులతో సఖ్యతగా, సమష్టిగా ఉంటూ ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆజ్ఞాపించారు. మంగళగిరి నియోజకవర్గంలో గ్రీవెన్స్‌ని సరిగా ఎందుకు నిర్వహించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజా సమస్యలపై సరైన రీతిలో పరిష్కరించి ఉంటే మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రజాదర్బార్ కు నాలుగు వేల మంది ఎందుకు వస్తారని పల్లా శ్రీనివాసరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. నారా లోకేష్ ఆదేశాల మేరకు ఇకపై ప్రతి శుక్రవారం ప్రతి నియోజకవర్గంలో గ్రీవెన్స్ నిర్వహించాలని ఆజ్ఞాపించారు. ఇక అదే రోజు స్థానిక నాయకులతో సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో ఎలాంటి సమస్యలు లేకుండా చూసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. నవంబరు 15వ తేదీలోపు నియోజకవర్గ కమిటీల నుంచి గ్రామస్థాయి కమిటీల వరకు పార్టీ నియామకాలు పూర్తి చేయాలని డెడ్ లైన్ విధించారు. 15వ తేదీలోపు నియామకాలు పూర్తి చేయలని హుకుం జారీ చేశారు. పూర్తి చేయలేకపోతే అందుకు కారణాలని వివరించాలని, లేకపోతే టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎదుట ఆయా నేతలు హాజరుకావాల్సి ఉంటుందని పల్లా శ్రీనివాసరావు హెచ్చరించారు.

# విశాఖలో ప్రతిష్టాత్మకంగా సిఐఐ సదస్సు

**సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల రాక**
**పార్ట్‌నర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లు పరిశీలించిన డోలా**

**విశాఖపట్నం,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఉద్యోగాల కల్పనకు కూటమి ప్రభుతం ప్రత్యేక చర్యలు చేపట్టిందని విశాఖపట్నం ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి వ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో తాము ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాలని కల్పించడమే లక్ష్యంగా సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారని పేర్కొన్నారు. విశాఖపట్నంలో సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహం కల్పిస్తున్నామనిమంత్రి డోలా స్పష్టం చేశారు. ఆర్థిక కేంద్రంగా విశాఖ అభివృద్ధి చెందుతుందని ఉద్ఘాటించారు. బుధవారం ఏయూ ఇంజనీరింగ్ కాలేజ్ గ్రౌండ్‌లో ఈనెల 14, 15వ తేదీల్లో జరిగే పార్టనర్‌షిప్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి డీబీవీ స్వామి పరిశీలించారు. పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా 9.8 లక్షల కోట్ల పెట్టుబడుల ఆహ్వానానికి అవకాశాలు ఉన్నాయని వివరించారు. భారీ పెట్టుబడులు, ఒప్పందాలకు విశాఖ వేదిక కాబోతోందని ఉద్ఘాటించారు. ఈ పార్టనర్‌షిప్ సమ్మిట్ ద్వారా సుమారు 410 ఒప్పందాలు జరుగుతాయని వెల్లడించారు. అలాగే, 7.5 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకెళ్తుందని నొక్కిచెప్పారు. భాగస్వామ్య సదస్సు సందర్భంగా ఒప్పందాలు, పరిశ్రమలకు శంకుస్థాపనలు కూడా జరుగుతాయని మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి పేర్కొన్నారు.మంత్రి వెంట ఎమ్మెల్యేలు వెలగపూడి, వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, జిల్లా కలెక్టర్ అధికారులు ఉన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. ఈనెల 14, 15వ తేదీల్లో ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో పార్టనర్‌షిప్ సమ్మిట్ జరుగుతుందని వివరించారు. ఈ భాగస్వామ్య సదస్సుకు ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేస్తోందని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రులు, కేంద్రమంత్రులతో సహా 20 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతున్నారని తెలిపారు. మరోవైపు..విశాఖపట్నం కేజీహెచ్ ఆస్పత్రి నెఫ్రాలజీ విభాగంలో 9 హిమో డయాలసిస్ మిషన్లను మంత్రి డోలా బాల వీరంజనేయ స్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ శ్రీనివాస్, విష్ణుకుమార్ రాజు, జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్, కేజీహెచ్ వైద్యులు పాల్గొన్నారు. సీఎస్ఆర్‌లో భాగంగా ఎన్‌టీపీసీ రూ.2కోట్ల వ్యయంతో 9 హిమో డయాలసిస్‌లని సమకూర్చింది. నెఫ్రాలజీ విభాగానికి 9 హిమో డయాలసిస్ మిషన్లను సమకూర్చిన ఎన్‌టీపీసీకి మంత్రి డీబీవీ స్వామి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి మాట్లాడారు. కూటమి ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ ఆస్పత్రులను తాము బలోపేతం చేస్తున్నామని నొక్కిచెప్పారు. సంజీవిని పేరుతో హెల్త్ రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నామని వివరించారు. పైలట్ ప్రాజెక్టు కింద కుప్పంలో సంజీవిని ప్రాజెక్టును ప్రారంభించామని వెల్లడించారు. కేజీహెచ్‌లో నెఫ్రాలజీ విభాగం ఉత్తమ సేవలను అందిస్తుందని మంత్రి డోల బాలా వీరాంజనేయ స్వామి ప్రశంసించారు.

# బిఆర్ఎస్ తప్పుడు ప్రచారాలు

**మండిపడ్డ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ**

**హైదరాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికల సందర్భంగా తనపై బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతలు తనపై తప్పుడు నిందలు వేస్తూ, అక్రమ కేసులు పెట్టారని ఆరోపించారు.జూబ్లీహిల్స్ ప్రజలు దొంగ సర్వేలను నమ్మరని పేర్కొన్నారు. ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉన్నానని, గతంలో ఓటమి చెందినా ప్రజలతో మమేకం అయ్యానని నవీన్ యాదవ్ మాట్లాడారు. తాను చదువుకున్న వ్యక్తినని, ప్రజల కోసం నిజాయితీగా పని చేయాలనే సంకల్పంతో రాజకీయాల్లోకి వచ్చానని తెలిపారు. గతంలో తమ గల్లీకి ఎమ్మెల్యే కూడా రాలేదని, ఇప్పుడు సీఎం వస్తున్నారని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తనను కుడి భుజంగా భావించడం తమ అదృష్టమని ఆయన పేర్కొన్నారు. తన తండ్రి గతంలో కేసీఆర్‌కు సహాయం చేశారన్న నవీన్ యాదవ్, కేసీఆర్ తమ ఇంటికి వచ్చి సహాయం అడిగారని, శత్రువు ఇంటికి వచ్చినా సహాయం చేస్తామని నవీన్ యాదవ్ అన్నారు. 2018లో తనకు అవకాశం ఇవ్వకుండా బీఆర్ఎస్ అడ్డుకుందని ఆయన విమర్శించారు. తనపై వస్తున్న విమర్శలను పట్టించుకోనని, బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఆధారంగా ఓట్లు అడగాలని ఆయన సూచించారు.

# విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటాం

**ప్రమాద బాధితులతో సిఎంను కలుస్తా**
**పరిహారం చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే**

**వికారాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

బస్సు ప్రమాదంలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాన్ని ఆదుకుంటామని ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి హామీ ఇచ్చారు. త్వరలోనే బాధితులతో సిఎం రేవంత్‌ను కలిసి చర్చిస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మృతుల కుటుంబాలకు రూ.7 లక్షల చొప్పున మొత్తం రూ. 42 లక్షలు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి, తాండూరు సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ వారి గ్రామాలకు వెళ్లి ఆర్థిక సహాయం అందజేశారు. చేవెళ్ల మండలం మిర్జాపూర్ వద్ద జరిగిన బస్సు ప్రమాదంలో మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే చెక్కులను అందించారు. యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట లక్ష్మి, బందెప్ప దంపతులు, లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన విద్యార్థిని అఖిలారెడ్డి, పేర్ కంపల్లి గ్రామానికి చెందిన సాయి ప్రియ, నందిని, తనూష ప్రమాదంలో మరణించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హాజీపూర్ గ్రామానికి చెందిన కురుగుంట బందప్ప, లక్ష్మి దంపతులు అక్కడికక్కడే మరణించారు. వాళ్ల పిల్లలు శివలీల, భవానీ అనాథలు కావడంతో వారికి తన సొంత డబ్బులతో ఇల్లు కట్టిస్తానని, వారి పూర్తి బాధ్యతను ప్రభుత్వమే చూసుకుంటుందన్నారు. త్వరలోనే వారిని సీఎం రేవంత్ రెడ్డి దగ్గరికి తీసుకెళ్తానని చెప్పారు. లక్ష్మీనారాయణపూర్, పేరుకంపల్లిలో మృతి చెందిన విద్యార్థుల కుటుంబాలను ఆర్థిక సహాయం చేయడంతో పాటు, ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ సుధీర్, ఆర్టీసీ ఆర్ఎం శ్రీలత ఉన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి





### తుఫాన్ నష్టం, పనుల పురోగతిపై పవన్ సమీక్ష

**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఏపీలో జరుగనున్న అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దిశానిర్దేశం చేశారు. ఏపీ సచివాలయంలో మొంథా తుపాను నష్టం, అవనిగడ్డ నియోజకవర్గ అభివృద్ధిపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకి డిప్యూటీ సీఎం కీలక ఆదేశాలు జారీ చేశారు. కృష్ణా నదిపై హై లెవెల్ వంతెనతో దీవుల్లోని గ్రామాలు అనుసంధానం చేసేలా వంతెన నిర్మాణం చేపడుతున్నామని వెల్లడించారు.ఏపీ ప్రభుత్వ నిధులతోపాటు, సాస్కీ పథకం నిధులు మంజూరుకు నిర్ణయం తీసుకున్నామని వివరించారు. కేంద్ర ప్రభుత్వ సాయంతో అవనిగడ్డ పరిధిలో అవుట్ ఫాల్ స్లూయిజ్‌ల పునరుద్ధరణ చేసినట్లు తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలో పనులు పూర్తి చేసే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పుకొచ్చారు. అటవీ శాఖ అనుమతుల కోసం నిలిచిన అభివృద్ధి పనులకూ మోక్షం లభించనుందని తెలిపారు. మొంథా తుఫానులో నష్టపోయిన కౌలు రైతుల వివరాలతో వెంటనే నివేదిక ఇవ్వాలని అధికారులకి పవన్ కల్యాణ్ ఆదేశాలు జారీ చేశారు. కూటమి ప్రభుత్వం కేంద్రం సహకారంతో వివిధ అభివృద్ధి పనులకు నిధులు సాధిస్తోంది. ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. నిధులు పొందడంలో, వాటిని వినియోగించే ప్రక్రియలో సీఎం చంద్రబాబు తగిన సూచనలు అందిస్తున్నారు. ప్రజలకు మెరుగైన సదుపాయాలు అందించాలన్న కృతనిశ్చయంతో కూటమి ప్రభుత్వం ఉంది. ఇందులో అధికార యంత్రాంగం కీలక భూమిక పోషించాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ అన్నారు..

## మల్టీప్లెక్సుల్లో మండుతున్న ధరలు

### ఇలా అయితే థియేటర్ల మూత తప్పదు
### హెచ్చరించిన సుప్రీంకోర్టు

**న్యూఢిల్లీ,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

దేశంలోసింగిల్ స్క్రీన్ థియేటర్లు బాగా తగ్గిపోయాయి. మల్టీప్లెక్స్‌ల హవా నడుస్తోంది. అయితే, టికెట్ రేట్ల దగ్గరినుంచి తినే వస్తువుల వరకు మల్టీప్లెక్స్‌లో ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. మినిమం టికెట్ ధర 200 రూపాయలు పైనే ఉంటోంది. కొన్ని మల్టీప్లెక్స్‌లలో వాటర్ బాటిల్ ధర 100 రూపాయలు.. కాఫీ ధర 700 రూపాయలు ఉంటోంది. సాధారణ, మధ్య తరగతి కుటుంబాలు మల్టీప్లెక్స్‌లకు వెళ్లే పరిస్థితి కనిపించటం లేదు. దీన్ని దృష్టిలో పెట్టుకుని మల్టీప్లెక్స్‌లపై భారత అత్యున్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. అత్యధిక ధరలు ఇలానే కొనసాగితే సినిమా హాళ్లు మూసుకోవాల్సి వస్తుందని హెచ్చరించింది. మల్టీప్లెక్స్‌లలోని టికెట్ రేట్లు 200 రూపాయల వద్ద ఉండాలని కర్ణాటక ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీనిపై మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియాతో పాటు మరికొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. హైకోర్టు ప్రభుత్వ నిర్ణయంపై స్టే విధించింది. కానీ.. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ ద్వారా అమ్మే ప్రతీ టికెట్‌కు సంబంధించిన ఆడిటబుల్ రికార్డ్స్ మెయిన్‌టేన్ చేయాలని ఆదేశించింది. అంతేకాదు.. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోవాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు నిర్ణయంపై ఓ పిటిషన్ వేసింది. ఆ పిటిషన్‌పై జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహ్తా బెంచ్ తాజాగా విచారణ జరిపింది. ఇఃుచారణ సందర్భంగా జస్టిస్ విక్రమ్ నాథ్ మాట్లాడుతూ.. 'మీరు వాటర్ బాటిల్‌కు 100 రూపాయలు, కాఫీకి 700 రూపాయలు తీసుకుంటున్నారు' అని అన్నారు. ఇందుకు మల్టీప్లెక్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా తరపున కేసు వాదిస్తున్న అడ్వకేట్ ముకుల్ రోహత్గీ స్పందిస్తూ.. 'తాజ్ హోటల్‌లో కాఫీకి 1000 రూపాయలు తీసుకుంటున్నారు. మరి మీరు ఆ రేట్‌ను ఫిక్స్ చేస్తారా?' అని అడిగారు. ఇందుకు విక్రమ్ నాథ్ బదులిస్తూ.. 'ఈ రేట్లు స్థిరంగా ఉండాలి. సినిమా రంగం రోజురోజుకు దెబ్బ తింటోంది. ఇలాంటి సమయంలో జనం వచ్చి సినిమాను ఎంజాయ్ చేసేలా రేట్లు ఉండాలి. లేకపోతే సినిమా హాళ్లు ఖాళీగా ఉండాల్సి వస్తుంది' అని అన్నారు. ముకుల్ స్పందిస్తూ..'కర్ణాటక హైకోర్టు తీసుకున్న నిర్ణయం సరైనది కాదు. ఆఫ్‌లైన్‌లో టికెట్ కొనే వారి నుంచి ఐడీ ప్రూఫ్ తీసుకోమంటే ఎలా?. ఐడీ కార్డులు పెట్టుకుని థియేటర్లకు ఎవరు వస్తారు?' అని ప్రశ్నించారు.

## సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై ఏసిబి దాడులు

### ఆరోపణలు రావడంతో మూకుమ్మడిగా సోదాలు

**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఏపీ వ్యాప్తంగా సబ్ రిజిస్ట్రార్ ఆఫీసుల్లో ఏసీబీ సోదాలు చేపట్టింది. మొత్తం 120 చోట్ల ఏసీబీ తనిఖీలు కొనసాగాయి. ఎన్టీఆర్ జిల్లా, కోనసీమ, ఏలూరు, ప్రకాశం, విశాఖ, నెల్లూరు, శ్రీసత్యసాయి జిల్లా, అన్నమయ్య జిల్లాల్లో ఏకకాలంలో రైడ్స్ జరుగుతున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో ఏసీబీ అధికారులు ఈ మేరకు సోదాలు చేపట్టారు. రిజిస్ట్రేషన్ పత్రాలు, రికార్డులను పరిశీలిస్తున్న అధికారులు.. అనుమానాస్పదంగా ఉన్న ఫైళ్లను స్వాధీనం చేసుకున్నారు. ప్రకాశం జిల్లాలోని ఒంగోలు రిజిస్ట్రేషన్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు సోదాలు నిర్వహించారు. ఏసీబీ అధికారులు రావడం చూసిన కొంత మంది సిబ్బంది.. తమ తమ జేబుల్లో ఉన్న నగదు బయటకు విసిరేసినట్లు తెలుస్తోంది. విశాఖపట్నంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ ఆకస్మిక తనిఖీలు చేపట్టింది. మధురవాడ, భోగాపురం, టర్నర్ చౌల్ట్రీతో పాటు సబ్ రిజిస్టర్ కార్యాలయాలపై ఏసీబీ సోదాలు చేస్తోంది. ఉన్నతాధికారుల నుంచి వచ్చిన ఆదేశాల మేరకే ఈ ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సమాచారం. శ్రీ సత్యసాయి జిల్లాలోని చిలుమత్తూరు సబ్ రిజిస్టర్ కార్యాలయంపై ఏసీబీ అధికారులు రైడ్స్ చేశారు. ఇటీవల కాలంలో సబ్ రిజిస్టర్‌పై పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఏసీబీ రంగంలోకి దిగింది. కార్యాలయం తలుపులు మూసివేసి మరీ ఏసీబీ అధికారులు విచారణ జరుపుతున్నారు. ఎన్టీఆర్ జిల్లాలోని ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్టర్ కార్యాలయంలో ఏసీబీ సోదాలు నిర్వహించింది. సబ్ రిజిస్టర్ కార్యాలయంలో డాక్యుమెంట్స్ ఏసీబీ డీఎస్పీ బీవీ రావు తనిఖీ చేస్తున్నారు.

## చట్నీ మీదపడిందన కోపం

### వ్యక్తిని కిరాతకంగా హత్య చేసిన నలుగురు

**హైదరాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

బట్టలపై చట్నీ పడిందనే చిన్న కారణంతో ఒక వ్యక్తిని నలుగురు యువకులు అతి కిరాతకంగా హత్య చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ ఉప్పల్ కల్యాణపురి నివాసి మురళీ కృష్ణ(45) సోమవారం నాడు పని మీద ఎల్బీనగర్ వెళ్లాడు. అనంతరం రాత్రి ఇంటికి వెళ్లేందుకు కారులో వెళ్తున్న వారిని లిఫ్ట్ అడిగాడు. ఆ కారులో నలుగురు యువకులు ఉన్నారు. అయితే, మార్గం మధ్యలో వారికి ఆకలి వేయడంతో ఉప్పల్‌లోని ఓ టిఫిన్ సెంటర్ దగ్గర వారంతా టిఫిన్ చేయడానికి ఆగారు. అయితే, అక్కడ అనుకోకుండా మురళీ కృష్ణ ప్లేట్‌లోని చట్నీ ఒక యువకుడిపై పడింది. దీంతో ఆ యువకులు మురళీ కృష్ణతో గొడవకు దిగారు. బలవంతంగా అతడిని కారులోకి ఎక్కించుకుని సుమారు రెండు గంటలపాటు కారులోనే తిప్పుతూ చిత్ర హింసలకు గురి చేశారు. అంతేకాకుండా, నాచారం సమీపంలోని ఒక నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి కత్తితో అతడిని విచక్షణారహితంగా పొడిచారు. నిందితుల నుంచి తప్పించుకునేందుకు మురళీ కృష్ణ ప్రయత్నించి చివరికి తన ప్రాణాలు కోల్పోయాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఘటనపై కేసు నమోదు చేశారు. సీసీ కెమెరాల ఆధారంగా గాలింపు చర్యలు చేపట్టి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

## కూతరు కులాంతర వివాహం

### నమ్మించి కిడ్నాప్ చేయబోయిన తల్లిదండ్రులు

**జగిత్యాల,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

వాళ్లిద్దరు మనస్ఫూర్తిగా ఒకరినొకరు ఇష్టపడ్డారు. ఆరేళ్ల ప్రేమలో ఉన్న వారు కులాంతర వివాహం చేసుకొని పెళ్లిబంధంతో ఒక్కటయ్యారు. అయితే ఇది నచ్చని వధువు తల్లిదండ్రులు కూతురిని నమ్మించి కిడ్నాప్‌కు ప్రయత్నించారు. వివరాల్లోకి వెళ్తే..జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం రాజక్కపల్లికి చెందిన మర్రి రాకేష్‌తో పెద్దపెల్లి జిల్లా పాలకుర్తికి చెందిన ప్రియాంక ప్రేమించి పెళ్లి చేసుకున్నారు. కాగా, కులాంతర వివాహానికి ప్రియాంక తల్లిదండ్రులు ఒప్పుకోకపోవడంతో వారు ఓ గుడిలో పెళ్లి చేసుకున్నారు. అయితే కొన్ని నెలల తర్వాత ప్రియాంకకు ఆమె తల్లి ఫోన్ చేసి మాట్లాడి కలిసిపోయినట్లు నటించారు. జరిగింది ఏదో జరిగిపోయిందని సొంతి ఊరికి రమ్మని నమ్మబలికారు. వారి మాటలు నమ్మి వెళ్లగా మార్గమధ్యంలో ప్రియాంకను ఆమె తల్లిదండ్రులు, బావ కిడ్నాప్ చేయడానికి యత్నించారు. ఎలాగోలా స్థానికుల సహాయంతో తప్పించుకున్న ప్రియాకం తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేసింది.

## ఫీజు బకాయిలు చెల్లించాల్సిందే

### 8న కళాశాలల అధ్యాపకులతో సభ
### ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడి

**హైదరాబాద్,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించే వరకు తమ ఆందోళన క ఒనసాగుతుందని ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య వెల్లడించింది. బకాయిలు చెల్లించకుండా బెదిరింపులకు దిగడం సరికాదని, తమ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించేవరకు బంద్ కొనసాగిస్తామని సమాఖ్య అధ్యక్షుడు రమేశ్‌బాబు అన్నారు. గత నాలుగు రోజులుగా బంద్ చేస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫీజు బకాయిల్లో 50 శాతం చెల్లించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాం. మా డిమాండ్‌లను పరిష్కరించే వరకు బంద్ కొనసాగిస్తాం. ఎల్బీ స్టేడియంలో ఈనెల 8న కళాశాలల అధ్యాపకుల సభ నిర్వహిస్తాం. సుమారు 70వేల మంది దీనికి హాజరవుతారు. ప్రభుత్వం చర్చలకు పిలిచిందని చెప్పారు. జేఎన్‌టీయూ, ఉస్మానియా పరిధిలో నిర్వహిస్తున్న పరీక్షలను కళాశాలలు బహిష్కరించాయి. కళాశాల విద్య కమిషనర్ దేవసేన ఎంతగానో వేధిస్తున్నా భరిస్తూ వచ్చాం. ఆమెను ఆ విభాగం నుంచి బదిలీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరాం. ఫీజు రీయింబర్స్‌మెంట్ సమస్యల పరిష్కారానికి కమిటీ వేయడాన్ని స్వాగతిస్తున్నాం. మూడు నెలలకు బదులు ఒక నెలలోనే కమిటీ రిపోర్టు అడగాలి. మార్చి నాటికి ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి. కాలేజీలపై విజిలెన్స్ దాడుల్లో నియంతృత్వ ధోరణి కనిపిస్తోందన్నారు. తమ డిమాండ్లను పరిష్కరించకపోతే 10లక్షల మంది విద్యార్థులతో భారీ సభ నిర్వహిస్తామని అన్నారు. విద్యార్థులతోనే తమ సమస్యలను చర్చిస్తామని అన్నారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో మరో ఎన్‌కౌంటర్

### ముగ్గురు మావోయిస్టుల హతం

**ఖమ్మం,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఛత్తీస్‌గఢ్ - తెలంగాణ సరిహద్దు బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది. భద్రతా దళాలు, మావోయిస్టుల మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు చనిపోయినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం తాళ్లగూడెం పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్నారం, మారిమల్ల అడవుల్లో భద్రతా దళాలు సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నాయి. ఆ ప్రాంతంలోని మావోయిస్టులను భద్రతా దళాలు చుట్టుముట్టినట్లు సమాచారం. ఈ నేపథ్యంలోనే భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ముగ్గురు మావోయిస్టులు హతమైనట్లు సమాచారం. భద్రతా దళాలు సంఘటనా స్థలంనుంచి పెద్ద సంఖ్యలో ఆయుధాలను స్వాధీనం చేసుకున్నాయి. ఇంకా అదే ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోంది. అయితే, మావోయిస్టుల మృతిపై పోలీసులు ఎలాంటి అధికారిక ప్రకటన విడుదల చేయలేదు.

## పర్యాటకంగా మంగినపూడి అభివృద్ధి

### సముద్రతీరంలో సాగరహారతి పట్టిన మంత్రి

**విజయవాడ,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

కార్తీక పౌర్ణమి సందర్భంగా మంగినపూడి బీచ్‌లో భక్తులు సముద్ర స్నానాలు చేసారు. సాగర సుప్రభాత హారతితో మంత్రి కొల్లు రవీంద్ర సముద్ర స్నానాలను ప్రారంభించారు. ప్రముఖ వేదపండితుల ఆధ్వర్యంలో సముద్రునికి ప్రత్యేక పూజలు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులతో కలిసి మంత్రి కొల్లు రవీంద్ర పవిత్ర సముద్ర స్నానం ఆచరించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ... సముద్ర స్నానాలకు విస్తృత ఏర్పాట్లు చేశామన్నారు. లక్ష మంది పైబడి భక్తులు వస్తారని అంచనా వేసామని తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. సాగర హారతితో ఓ చక్కటి సాంప్రదాయానికి శ్రీకారం చుట్టామన్నారు. తీర ప్రాంతంలో పర్యాటక అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని అన్నారు. మంగినపూడి బీచ్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు నదీ స్నానాలు చేసి శివయ్యను దర్శించుకున్నారు. మహిళలు దీపాలకు వెలిగించి నదిలో వదులుతూ నదీ పూజలు చేస్తున్నారు. రాష్ట్రంలోని శివాలయాలు అన్నీ భక్తులతో కిటకిట లాడాయి. హర హర మహాదేవ శంభో శంకర అంటూ ఆ దేవదేవుడిని స్మరించుకుంటున్నారు.

## ఖరీఫ్‌లో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ

### రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం
### పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడి

**అమరావతి,నవంబర్5(జై భీమ్ న్యూస్):**

ఈసారి ఖరీఫ్ మాసానికి 51 లక్షల మెట్రిక్ టన్నుల మేర ధాన్యం కొనేందుకు సిద్ధం అయ్యామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. అంటే రూ.12,200 కోట్ల విలువైన ధాన్యం కొనుగోలుకు సిద్ధం అయినట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమైన సంస్కరణ చేశామని.. రాష్ట్ర పౌరసరఫరాల శాఖలో రైతులను ఆదుకోవాలని నిర్ణయించామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక సందర్భాల్లో ఏ విధంగా దళారులను ప్రోత్సహించినా పరిస్థితులను మార్చేందుకు కృషి చేశామన్నారు. రైతులతో మాట్లాడి ఈ పరిస్థితుల్లో మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించామని చెప్పారు. తేమ శాతంలో పారదర్శకత లేకపోవడంతో రైతులు ఇబ్బందులు పడేవారన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్‌ను.. 6 కోట్ల గోతాలను కూడా సిద్ధం చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వం కొన్ని సందర్భాలలో 6 నెలలు నుంచి 9 నెలల వరకు బకాయిలు ఇవ్వలేదని గుర్తుచేశారు. దాదాపు రూ.1670 కోట్ల బకాయిలు గత ప్రభుత్వం వదిలి వెళ్ళిందని విమర్శించారు. దాదాపు 87 శాతం ధాన్యం కొనుగోలు డబ్బులు 48 గంటల్లో ఇచ్చామని తెలిపారు. ఈ సారి 24 గంటల్లోనే పేమెంట్ చేసేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఉదయం, 12 గంటలకు, 2 గంటలకు, 4 గంటలకు, 7 గంటలకు ధాన్యం అమ్మినా రోజు వారికి పేమెంట్ చేస్తున్నామని.. అంటే కేవలం 2 గంటల్లోనే డబ్బు చెల్లిస్తామన్నారు. సెలవు రోజుల్లో మాత్రం తదుపరి రోజు చెల్లిస్తామని మంత్రి చెప్పారు. మాయిశ్చర్ రీడింగ్ విషయంలో బ్లూ టూత్ ద్వారా లెక్కించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వాట్సప్ ద్వారా ధాన్యం కొనుగోలుకు అవకాశం ఇస్తున్నామని... ఈ సీజన్‌లో రైతులు ఇప్పటికే ఈ సౌలభ్యాన్ని వాడుతున్నారని మంత్రి తెలిపారు. నవంబర్‌లో 11 లక్షలు, డిసెంబర్‌లో 25 లక్షలు, జనవరిలో 8 లక్షలు, ఫిబ్రవరిలో 3 లక్షలు, మార్చిలో మరో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు సిద్ధం అవుతున్నట్లు వెల్లడించారు. జనవరి నుంచి జిల్లా హెడ్ క్వార్టర్‌లలో గోధుమ కేజీ 18 రూపాయలకు అందించాలని చూస్తున్నట్లు తెలిపారు. దీపం 2 పథకం విషయంలో నవంబర్ 30 వరకు 3వ విడత కొనసాగుతుందని స్పష్టం చేశారు. మొంథా తుఫాను బాధితులకు పౌరసరఫరాల శాఖ నిత్యావసరాలు అందించిందన్నారు. ఇప్పటికే స్మార్ట్ కార్డ్‌లు 92 శాతం పంపిణీ పూర్తి అయిందని అన్నారు. నెలాఖరున మిగిలిన కార్డులు వెనక్కి తీసుకుని... మనమిత్ర యాప్ ద్వారా కోరిన వారికి పరిశీలించి ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. కౌలు రైతులకు 50 వేలు టారపాలిన్‌లు ఉచితంగా అందిస్తామని మంత్రి అన్నారు. చాలా జిల్లాల్లో ఈ క్రాప్ పూర్తి అయిందని.. అసలు గతంలో వారు ఎంతమంది దగ్గర నుంచి కొనుగోలు చేశారో ఆ పార్టీ నేత చెప్పాలని డిమాండ్ చేశారు. 39 లక్షల 51 వేల ఎకరాలు ధాన్యం కొనుగోలు ఈ క్రాప్ కింద నమోదు అయినట్లు తెలిపారు. 85 లక్షల మెట్రిక్ టన్నులు క్రాప్ వస్తుందని భావిస్తున్నామన్నారు. పంట నష్టం నమోదు చేసి అందించినప్పుడు ధాన్యం కొనుగోలు చేయరని తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నూటికి నూరు శాతం ఈ క్రాప్‌లో నమోదు అయిన ధాన్యాన్ని కొనుగోలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. తమవి కాని ఆస్తులు రేషన్ కార్డు జారీలో చూపిస్తున్న మాట నిజమే అని అదంతా లెగసీ వల్ల వచ్చిందని.. దీనిపై ముఖ్యమంత్రితో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. కందిపప్పు విషయంలో ప్రైస్ ఇంటర్వెన్షన్ అవసరం లేదని భావిస్తున్నామన్నారు. గోధుమ 1 కేజీ కుటుంబానికి ఇచ్చే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పీడీఎస్ రైస్ విషయంలో 5 నిముషాల్లో నిర్ధారణ చేసి సీజ్ చేసే అవకాశం ఉంటుందని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# మునగ స్త్రీలకు ఎంతో మేలు చేస్తుంది



మన దేశంలో మునగ ప్రయోజనాలను పొందడంలో ఎలాంటి ఇబ్బందులు ఉండవు..? ఇది అందరికీ తెలిసిన విషయమే.. సులువుగా లభించే మునగకాయలను అందరూ ఇష్టపడతారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఇంట్లో మునగ చెట్టు ఉంటుంది. ఒక్కొక్కరు ఒక్కో రకంగా వాటి నుంచి లభించే మునగకాయలను తింటారు. మునగ రుచి, ఆరోగ్య ప్రయోజనాలు ప్రజలను ఆకర్షిస్తాయి. అయితే.. మునగలో ఉండే విటమిన్ సి, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు దగ్గు, జలుబును నివారిస్తాయి. అంతేకాదు, క్యాల్షియం , ఐరన్ మునగలో పుష్కలంగా ఉంటాయి. మగవారికి మునగతో చేసిన వంటకాలు తినాలని చెబుతుంటారు. అయితే.. ఇది మగవారికే కాకుండా.. మహిళలకు కూడా ఎంతో ప్రయోజనాలను కల్గిస్తుంది. మునగలో గర్భిణీ స్త్రీలకు అవసరమైన నియాసిన్, రిబోఫ్లావిన్ , విటమిన్ బి12 వంటి బి విటమిన్లు కూడా ఉన్నాయి. మునగాలోని యాంటీబయాటిక్ ఏజెంట్లు రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడతాయి. అలాగే, మునగలో జింక్ ఉంటుంది, ఇది చర్మ సంరక్షణకు చాలా మంచిది. గ్లుటాతియోన్ చర్యను వేగవంతం చేసే లక్షణాలను కూడా మునగ కలిగి ఉంది. శరీరంలో మొటిమలు ఏర్పడటాన్ని తగ్గిస్తుంది. మునగ ఆకు రసం చర్మాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. పాలిచ్చే తల్లులు పాల సరఫరాను పెంచడానికి మునగను ఉపయోగిస్తారు. అంతే కాకుండా మురిపంలో ఉండే పొటాషియం, ఐరన్, కాల్షియం, విటమిన్ సి, బి, బీటా కెరోటిన్ , అమినో యాసిడ్స్ తల్లి పాలను పెంచడంలో సహాయపడతాయి. మునగ కొవ్వు తగ్గడానికి , బరువు తగ్గడానికి సహాయపడుతుంది. మునగలో ఫైబర్ , మోనోశాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్ పుష్కలంగా ఉన్నాయి. ఇవి ఆకలిని అదుపులో ఉంచుతాయి. ఉసిరి ఆకులతో నీరు తాగడం వల్ల కూడా రుతు నొప్పి తగ్గుతుంది. ఉసిరికాయ ఆకులతో నీటిని మరిగించి రోజూ తాగడం వల్ల కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. ఇది కాకుండా, మునగా యొక్క హెపాటోప్రొటెక్టివ్ ఫంక్షన్ కాలేయాన్ని రక్షించడానికి , టాక్సిన్స్ నుండి రక్షించడానికి సహాయపడుతుంది. శరీరంలోని క్యాలరీల పరిమాణాన్ని తగ్గించడంలో కూడా మునగ మంచిది. మునగ లైంగిక ఉద్దీపనలో కూడా సహాయపడుతుంది. మునగలో ఉండే కామోద్దీపన సమ్మేళనం టెస్టోస్టెరాన్ స్థాయిలను పెంచుతుంది. ఆహారంలో మునగ పువ్వును చేర్చుకోవడం కూడా స్పెర్మ్ కౌంట్ పెంచడంలో సహాయపడుతుంది.

## గర్భిణులు కాఫీ తాగొచ్చా?




గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?



ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు



చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్ధకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

# పచ్చి ఉల్లిపాయల ప్రయోజనాలు



మన వంటింట్లో దొరికే కూరగాయలలో ఉల్లిపాయ కూడా ఒకటి. ఈ ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల లాభాలు ఉన్నాయి అన్న విషయం మనందరికీ తెలిసిందే. ఉల్లిపాయను తరచుగా తినడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఉల్లి చేసే మేలు అంతా ఇంతా కాదు. అందుకే ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదని అంటూ ఉంటారు. అయితే కొందరు పచ్చి ఉల్లిపాయలు తింటే మరి కొందరు కూరల్లో తినడానికి ఇష్టపడుతూ ఉంటారు. మనలో చాలామంది పచ్చి ఉల్లిపాయ తినడానికి అసలు ఇష్టపడరు. కానీ చాలా మందికి తెలియని విషయం ఏమిటంటే ఉల్లిపాయ వల్ల ఎన్నో రకాల ప్రయోజనాలు కలుగుతాయట. మరి పచ్చి ఉల్లిపాయ తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. పచ్చి ఉల్లిపాయల్లో మన శరీరానికి అవసరమైన విటమిన్ సి, విటమిన్ బీ6, కాల్షియం, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. అలాగే పచ్చి ఉల్లిపాయల్లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మన శరీరంలో ఉండే ఫ్రీ రాడికల్స్ తో పోరాడటానికి సహాయపడతాయి. అలాగే ఎన్నో రోగాల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలలో యాంటి క్యాన్సర్ లక్షణాలు కూడా ఉంటాయి. అంటే వీటిని మోతాదులో తింటే క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల ప్రమాదం తగ్గుతుందని కొందరు ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. అలాగే పచ్చి ఉల్లిపాయ డయాబెటిక్ పేషెంట్లకు కూడా ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందట. ఎలా అంటే మధుమేహులు పచ్చి ఉల్లిపాయలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో ఉంటాయని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలను తింటే శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు నార్మల్ గా ఉంటాయట. దీంతో మీ గుండె ఆరోగ్యంగా ఉంటుందని, శరీరంలో కొలెస్ట్రాల్ లెవెల్స్ నార్మల్ గా ఉంటే గుండెపోటు వచ్చే ప్రమాదం తగ్గుతుందని చెబుతున్నారు. ఉల్లిపాయల్లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. అంటే వీటిని తినడం వల్ల మంట, నొప్పి నుంచి ఉపశమనం కలుగుతాయట. ముఖ్యంగా చలికాలంలో కీళ్లనొప్పుల నొప్పుల నుంచి బయటపడాలంటే పచ్చి ఉల్లిపాయలను మోతాదులో తినడం చాలా మంచిదని చెబుతున్నారు. పచ్చి ఉల్లిపాయలు తినడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు కూడా తలెత్తవట.

# పళ్ళుతోమకుంటే ఏమవుతుంది..?

చాలా మంది తమ నోటిని దేవుని ఇల్లుగా భావిస్తారు. దానిలోని దంతాలు , ఆ ఒక్క నాలుక అన్ని విధాలుగా నీతిగా , శుభ్రంగా ఉంచబడతాయి. అక్కడ స్వేచ్ఛకు అనుమతి లేదు. అయితే కొన్ని ఉన్నాయి. వారి పొడవాటి నాలుకలను వదులుకోండి. దాంతో వారు గందరగోళానికి గురవుతారు. మరికొందరు పళ్లు తోముకోవడం, శుభ్రంగా ఉంచుకోవడం వంటి పనుల జోలికి వెళ్లరు.కానీ ఆ ప్రాతిపదికన, బ్రషింగ్‌ను ఒకటి లేదా రెండు రోజులు దాటవేయడం పెద్ద విషయంగా అనిపించదు. అయినప్పటికీ, మీ దంత పరిశుభ్రతను చాలా కాలం పాటు నిర్లక్ష్యం చేయడం వలన మీ శరీరం యొక్క మొత్తం ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. నోరు మిలియన్ల బ్యాక్టీరియాలకు నిలయం. , మీరు మీ దంతాలను క్రమం తప్పకుండా బ్రష్ చేయకపోతే, బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. ఇది నోటి దుర్వాసన లేదా తడిసిన దంతాల కంటే అనేక సమస్యలకు దారితీస్తుంది. బ్రష్ చేయని మొదటి కొన్ని రోజుల్లో నోటిలో తక్షణ మార్పులు సంభవిస్తాయి మీరు బ్రష్ చేయడం ఆపివేసినప్పుడు గుర్తించదగిన మొదటి మార్పు దంతాల మీద మృదువైన ఫలకం ఏర్పడటం. ఈ ఫలకం బ్యాక్టీరియాతో నిండిపోయి చిగుళ్లను చికాకుపెడుతుంది. ఇది మంటను కలిగిస్తుంది , ఈ ఎర్రబడిన చిగుళ్ళను తాకినప్పుడు లేదా సున్నితంగా బ్రష్ చేసినప్పుడు సులభంగా రక్తస్రావం అవుతుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం, డెంటల్ ప్లేక్ డెంటిన్‌లో డీకాల్సిఫికేషన్‌ను ప్రారంభించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది. కాబట్టి ఈ వైవిధ్యం ఫలకం మీ దంతాలను నాశనం చేసే ముందు ఎనామెల్ కింద రక్షిత పొరపై 48 గంటలలోపు సంభవిస్తుంది.



# జీరో ఆయిల్ కుకింగ్

ఎప్పుడైనా నూనె రుచి చూశారా? కచ్చితంగా నచ్చదు. కానీ నూనె వల్లే వంట రుచికరంగా ఉంటుందని నమ్ముతాం. అయితే ఆయిల్, నెయ్యి, వెన్నెకు సంబంధించిన ఒక్క చుక్క లేకుండా కూడా టేస్టీ ఫుడ్ ప్రిపేర్ చేయొచ్చని చెప్తున్నారు నిపుణులు.రుచిని త్యాగం చేయకుండా రుచికరమైన భోజనం వండొచ్చని వాగ్దానం చేస్తున్నారు. ప్రస్తుతం జీరో ఆయిల్ కుకింగ్ ట్రెండ్ అవుతుండగా.. ఈ విప్లవాత్మక విధానం, ఉపయోగాల గురించి తెలుసుకుందాం. జీరో ఆయిల్ కుకింగ్ అనేది ఎటువంటి నూనెలు లేదా కొవ్వులను ఉపయోగించకుండా ఆహారాన్ని తయారు చేయడాన్ని సూచిస్తుంది. ఈ వంట పద్ధతి స్టీమింగ్, బాయిల్ చేయడం, గ్రిల్లింగ్, రోస్ట్ చేయడం లేదా ఆహారాన్ని అంటుకోకుండా నిరోధించడానికి నాన్-స్టిక్ కుక్‌వేర్‌లను ఉపయోగించడం వంటి ప్రత్యామ్నాయాలపై ఆధారపడి ఉంటుంది. సుగంధ ద్రవ్యాలు, మూలికలు, నిమ్మకాయ, ఇతర సహజ రుచులను టేస్ట్ మెరుగుపరచడానికి ఉపయోగిస్తారు. తద్వారా నూనె అవసరం లేకుండా ఆహారాన్ని పోషకమైనదిగా, రుచిగా మారుస్తుంది. గుండె ఆరోగ్యం : నూనెను తగ్గించడం, ముఖ్యంగా అనారోగ్యకరమైన కొవ్వులు, చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది. గుండె జబ్బులు, రక్తపోటు, స్ట్రోక్స్ ప్రమాదాన్ని నివారిస్తుంది. నూనెలో సంతృప్త కొవ్వులు ఉంటాయి. ఇవి గుండెకు చాలా అనారోగ్యకరమైనవి. కాబట్టి నూనెను వాడకుండా ఉండటం ద్వారా.. ఈ సంతృప్త కొవ్వులను కూడా వదిలించుకోవచ్చు. వెయిట్ మేనేజ్మెంట్ : నూనెలో కేలరీలు ఎక్కువగా ఉన్నందునా.. మీ ఆహారం నుంచి దానిని తొలగించడం మొత్తం కేలరీల తీసుకోవడం తగ్గించడంలో సహాయపడుతుంది. ఇది కిలోల బరువు తగ్గడానికి, వెయిట్ మేనేజ్మెంట్ కు సహాయపడుతుంది. నూనెలో కొవ్వు ఉంటుంది. అధిక కొవ్వు అధిక బరువు పెరగడానికి దారితీస్తుంది. కాబట్టి జీరో ఆయిల్ కుకింగ్ బరువు నిర్వహణలో సహాయపడుతుంది. జీర్ణక్రియ మెరుగు :భారీ, జిడ్డుగల ఆహారాలను జీర్ణం చేయడం కష్టం. అజీర్ణం, ఉబ్బరం, ఇతర జీర్ణ సమస్యలకు దారితీయవచ్చు. నూనె లేకుండా వంట చేయడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నూనె లేకుండా, నూనె రహిత వంటకాలు చేసేందుకు కూరగాయలు, ధాన్యాలపై ఎక్కువ దృష్టి పెట్టడం వలన ఎక్కువ ఫైబర్ తీసుకునేందుకు కారణమవుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభమవుతుంది.





# పెద్దిలో చికిరి చికిరి స్టెప్పులు

రామ్ చరణ్ బుచ్చిబాబు సానా కాంబోలో వస్తున్న పెద్ది సినిమాపై ప్రపంచ వ్యాప్తంగా భారీ అంచనాలు ఉన్న విషయం తెలిసిందే. జాన్వీ కథానాయిక కాగా ఆస్కార్ విన్నర్ రెహామాన్ సంగీతం అందిస్తున్నాడు. అయితే.. ఈ సినిమా నుంచి అప్డేట్ ఎప్పుడు వస్తుందా అని మెగా అభిమానులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే వచ్చిన ఫస్ట్ షాట్ వీడియో ప్రపంచ వ్యాప్తంగా తెగ వైరల్ అయింది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శర వేగంగా జరుగుతుండగా ఇటీవలే శ్రీలంకలో ఓ పాట సైతం చిత్రీకరణ పూర్తి చేసుకుని టీం తిరిగి వచ్చింది. వచ్చే మార్చిలో ఈ మూవీ ప్రేక్షకులకు ఎదుటకు రానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ ఈ చిత్రం నుంచి ఒక్కొక్కటిగా అప్డేట్ ఇచ్చేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఈ సినిమా నుంచి పాట రిలీజ్ చేస్తున్నట్లు ప్రకటించిన డైరెక్టర్ బుచ్చి బాబు సానా పాటకు సంబంధించి బుధవారం చిన్న గ్లిమ్ప్స్ రిలీజ్ చేసి నవంబర్ 7, శుక్రవారం రోజున పూర్తి పాటను విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఇందుకోసం బుచ్చిబాబు ఏకంగా ఈ సినిమా సంగీత దర్శకుడు రెహామాన్ నే రంగంలోకి దింపాడు. ఆయనతో తన ఫస్ట్ ఇంటరాక్షన్ గురించి వివరించి చివరకు ఈ సినిమా సాంగ్ సిట్యువేషన్ చెప్పి ఓ ట్యూన్ అడగడం అయన వెంటనే చికిరి చికిరి అంటూ ఓ ట్యూన్ ఇవ్వడం అంతా చకచకా జరిగిపోయినట్లు చూపించారు. చివర్లో పాట ట్యూన్‌కు తగ్గట్టు రామ్‌చరణ్ వేసిన స్టెప్స్ ను సైతం చూపించి ఒక్క సారిగా పాటపై హైప్ పెంచేశారు. ఈ వీడియో బయటకు వచ్చిన క్షణాల్లోనే రామ్ చరణ్ హుక్ స్టెప్ సోషల్ మీడియాను కమ్మేసింది. రామ్ చరణ్ , మెగా అభిమానులే కాక చాలామంది నెటిజన్లు సైతం ఈ వీడియోకు, ఆ స్టెప్పులకు ఫిదా అవుతున్నారు. రానున్న నెలరోజులు ఈ పాట ఇంటర్నెట్‌ను షేక్ చేస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఎక్కడ చూసినా రామ్ చరణ్ స్టెప్పులే దర్శనమివడం గ్యారంటీ.

# మోహన్ లాల్ తనయుడు ని ప్రణవ్ లాల్ మూవీ డీఎస్ ఈరే



మలయాళ స్టార్ నటుడు మోహన్‌లాల్ కొడుకు ప్రణవ్ లాల్ చాలా రోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం 'డీయస్ ఈరే'. ఈ సినిమాకు బ్రహ్మయుగం దర్శకుడు రాహుల్ సదశివన్ దర్శకత్వం వహించగా మలయాళంలో ఈ చిత్రం అక్టోబర్ 31న ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. ఇప్పుడు ఇదే చిత్రం తెలుగులో నవంబర్ 07న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా తెలుగు ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. మిస్టరీ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రాబోతుంది.





# రాహుల్ తాళి వ్యాఖ్యలపై దుమారం

అందాల రాక్షసి'తో హీరోగా, చి ల సౌ సినిమాతో దర్శకుడిగా మంచి పేరు సంపాదించుకున్న రాహుల్ రవీంద్రన్ ఇటీవల మంగళ సూత్రం విషయంలో చేసిన కామెంట్లు పెద్ద రచ్చ చేస్తున్నాయి. చూస్తూ ఉంటే సమస్య అంతకంతకు పెరిగేలానే ఉంది. ఇప్పటికే ఆయన భార్య, గాయని చిన్మయి తరుచూ పలు కామెంట్లతో నిత్యం వార్తల్లో నిలుస్తూ ఉన్న సంగతి తెలిసిందే. ఆ ఇష్యూలు అలా ఉండగానే ఇప్పుడు రాహుల్ మాట్లాడిన మాటలు పెద్ద దుమారమే రేపుతున్నాయి. గీతా ఆర్ట్స్ సమర్పణలో రష్మిక మందన్నా కథానాయికగా రాహుల్ రవీంద్రన్ తెరకెక్కించిన చిత్రం 'ది గర్ల్‌ఫ్రెండ్' మరో రెండు రోజుల్లో 7న) విడుదల కానుంది. ఈ సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్న రాహుల్, ఇటీవల ఓ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పెళ్లి తర్వాత మహిళలు తప్పనిసరిగా మంగళసూత్రం ధరించాలనే ఆచారాన్ని నేను సమర్థించను. అది పూర్తిగా నా భార్య చిన్మయి ఇష్టం. నేను ఎప్పుడూ ఆమెపై బలవంతం చేయలేదు. ఒక మహిళ మెడలో తాళి ఉంటేనే ఆమె పెళ్లయిందని ఎందుకు గుర్తించాలి? మగవాడికి అలాంటి గుర్తు ఉండదు కదా? ఇది లింగ వివక్షలోకి వస్తుంది. సమాన హక్కులు రావాలంటే ఇలాంటి పాత ఆచారాలను ప్రశ్నించాలని చెప్పారు. ఈ వ్యాఖ్యలు వైరల్ అవ్వడంతో సోషల్ మీడియాలో విపరీతమైన స్పందన వస్తోంది. కొంతమంది నెటిజన్లు రాహుల్–చిన్మయి దంపతులను తీవ్రంగా విమర్శిస్తున్నారు. నీ భార్య తాళి వేసుకోదు.. నువ్వు జంధ్యం వేసుకున్నావా?, హిందూ సంప్రదాయాలను ఎందుకు అవమానిస్తున్నావు? అంటూ కామెంట్లు చేస్తున్నారు. మరికొందరు మాత్రం రాహుల్ అభిప్రాయాన్ని సమర్థిస్తూ.. ప్రతి ఒక్కరికీ తమ ఆలోచన స్వేచ్ఛ ఉంది. సమాజం మారాలంటే ఇలాంటి అభిప్రాయాలు రావాలి అని చెబుతున్నారు. ఇక చిన్మయి కూడా తన భర్తకు మద్దతుగా స్పందించింది. ఒక నెటిజన్ మంగళసూత్రం స్త్రీకి భద్రత ఇస్తుందని రాయగా, చిన్మయి సమాధానంగా.. మంగళసూత్రం లైంగిక దాడులు లేదా వేధింపులను ఆపలేదు. పుట్టిన పిల్లలపైనా దారుణాలు జరుగుతున్నాయి కదా అప్పుడు తాళి ఎలా రక్షిస్తుంది?అని కౌంటర్ ఇచ్చింది. ఈ వ్యాఖ్యలతో రాహుల్,చిన్మయి దంపతులపై సోషల్ మీడియాలో చర్చ కొనసాగుతోంది.



# గర్ల్‌ఫ్రెండ్ మూవీ సంతృప్తిని ఇచ్చే సినిమా

### నిర్మాత అల్లు అరవింద్ కామెంట్స్

రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో, రష్మిక మందన్నా ప్రధాన పాత్రలో రూపొందిన 'ది గర్ల్‌ఫ్రెండ్' ఈనెల 7న విడుదల కానుంది. అల్లు అరవింద్ గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై వస్తున్న ఈ చిత్రం ట్రైలర్ నుంచి మంచి హైప్ క్రియేట్ చేయడంతో సినిమాపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. సినిమా విడుదలకు మరో రెండు రోజుల సమయం మాత్రమే ఉన్న నేపథ్యంలో తాజాగా బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా.. అల్లు అరవింద్ మాట్లాడుతూ.. పలు ఆసక్తికర అంశాలు పంచుకున్నారు. నేను చాలా సినిమాలు తీశాను, డబ్బులు సంపాదించాను. కానీ 'ది గర్ల్‌ఫ్రెండ్' మాత్రం తృప్తికోసం తీశాను అంటూ వ్యాఖ్యానించారు. 2021లో ఈ కథ విన్నప్పటి నుంచి సినిమా తీయాలని ఎదురుచూశాను. సమాజానికి బోల్డ్‌గా కొన్ని విషయాలు చెప్పాలనిపించింది. అందుకే ఈ సినిమా చేశాము. ఇది చాలా సున్నితమైన సబ్జెక్ట్. ప్రతి యువకుడు, యువతి తప్పకుండా చూడాల్సిన సినిమా ఇదని అన్నారు. ఇందులో ఎన్ని పాటలు ఉన్నాయి, ఎన్ని ÷టింగ్‌లు ఉన్నాయి, ఏం పంచ్‌లు ఉన్నాయనేది ఈ సినిమాకు వర్తించదని, 'మన ఇంట్లో ఆడవాళ్ల మనస్సుల్లో ఏమి కోరికలు, భావోద్వేగాలు ఉంటాయో ఈ సినిమా చూపిస్తుంది. కథ అతి సున్నితంగా మొదలై, అతి ఘాటుగా ముగుస్తుంది. చూసిన వారు ఈ సినిమాను మర్చిపోలేరు? ఈ కథ వెంటాడుతుంది. 'ది గర్ల్‌ఫ్రెండ్' కి తక్కువ రేటింగ్ ఇవ్వలేరు అంత సంతృప్తికరంగా ఉంటుంది సినిమా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం అల్లు అరవింద్ కూడా ముందుకు వచ్చి చెప్పిన ఈ మాటలు ఇప్పుడు సినిమాపై మరింత బజ్ తీసుకొచ్చేలా ఉన్నాయి. ఇదిలా ఉంటే.. ఓ విలేఖరి ఇటీవల బండ్ల గణెశిష్ చేసిన కామెంట్స్ గురించి మాట్లాడాలి అని అడగగా.. నేను ఆయన గురించి మాట్లాడను నాకంటూ ఓ స్దాయి ఉంది అంటూ కౌంటర్ ఇచ్చారు.